Vedic Seminar - 7

# Vedangas
# Siksha and Kalpam

# వేదాంగములు
# శిక్ష-కల్పము

**Vyasa Poornima Celebrations: 30th June - 3rd July 2012**

Published by
**USCEFI**
Plot No. 56, Road No. 8, Jubleehills, Hyderabad - 500 033
and
**Vedavyasa Bharati Trust**
No. 5, MHBCS, 20th Main, opp. 4th Cross, BTM Layout, Phase 1,
Stage 1,BENGALURU 560 029. Karnataka, India. 2012

**Vedic Seminar series – 7**
**July– 2012**

All rights reserved. No part of this book may be reproduced, duplicated, photocopied or utilized in any form or by any means electronic or mechanical, including recording, or by any Information storage and retrieval system, without prior permission in writing from the publishers.

**Price: 30 /-**

For Copies:
Vedavyasa Bharati Trust
No. 5, MHBCS, 20th Main, opp. 4th Cross,
BTM Layout, Phase 1, Stage 1,
BENGALURU 560 029. Karnataka, India.

And

USCEFI,
Plot No. 56, Road No. 8, Jublee Hills,
Hyderabad 500 033, A.P. India.

e-mail: vbt.iivs@gmail.com
sr.gadiraju@gmail.com

web site: www.vedavyasabharati.org www.uscefi.org



## విషయసూచిక


1. కల్పసూత్రములు - ఆగమములు 5
2. శిక్షా ప్రాతిశాఖ్యల విశిష్టత 15
3. వేదజ్ఞాని శిక్షాకల్పౌ 26
4. శబ్దబ్రహ్మ ప్రతిపాదనే శిక్షాదీనాముపయోగః 32
5. శ్రీ వైఖానస కల్పసూత్ర వైశిష్ట్యము 40
6. ఆగమములు - కల్పసూత్రములు 47
7. శ్రీ పాద్మ సంహిత 49
8. శ్రీ వైఖానస కల్పసూత్రం 53
9. శ్రీ పాంచరాత్రాగమము 56
10. అష్టవికృతులు 67
11. వేదాంగములు చదువుకున్న కర్ణుడు 72


*English Section*


12. Shiksha and Kalpa 74
13. Shiksha Sangrahah 83
14. Narada Purana 84
15. Vedic Seminar Series 90

# కల్పసూత్రములు - ఆగమములు

## పూజ్యశ్రీ డా. వేదవ్యాస గురుదేవులు

**"చైతన్యం శాశ్వతం శాంతం వ్యోమాతీతం నిరంజనం**
**నాదబిందు కళాతీతం తస్మై శ్రీ గురవేనమః"**
**"నమో స్తుతే వ్యాస విశాలబుద్దే పుల్లారవిందాయత పత్ర నేత్ర**
**యేన త్వయా భారత తైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయప్రదీపః"**

శ్రీ వేదవ్యాస గురుదేవుల శిష్యులైన డా. శ్రీ హయగ్రీవాచార్యులు పరిచయ వాక్యాలు చెప్పారు. "మనకు ఉన్న అనేక ఆగమాలల్లో ప్రధానమైనవి కొన్ని ఉన్నాయి. వాటిని చదివి పరిశ్రమ చేసి, అనేక విషయాలను వెలికి తీయటం కోసం శ్రీ గురుదేవులు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీవారి పరిశోధనలు ఆగమాలు గురించే కాకుండా మన హిందూమత వైశిష్ట్యాన్ని గురించి కూడా జరుగుతున్నవి. వాటి గురించి శ్రీ గురుదేవుల మనస్సునకు గోచరిస్తూన్న అనేక విషయాలను, మనకు పుస్తకరూపంలో అందిస్తున్నారు. ఈ యజ్ఞసమయంలో మనఅందరికి ఈ విషయములను ప్రవచనాల రూపంలో చక్కగా తెలియచేస్తున్నారు. వారు యిస్తున్న ఈ జ్ఞానాన్ని మనం కొంతవరకే అందుకొనగలుగుతున్నాము. కొన్ని విషయాలు అందుకొనలేకపోతున్నాము. వారు చేయూతనిస్తున్నా మనం అందుకుని ఆధ్యాత్మిక అభివృద్ధి పరిపూర్ణంగా పొందలేకపోతున్నాము. అంటే అజ్ఞానంలో మునిగిపోతున్నాం. ఆగమాల విషయమై శ్రీగురుదేవులు భగవత్ సంబంధమైన వివిధమైన ఆగమాల గురించి చెప్పారు. శైవాగమము, పాంచరాత్రాగమము, వైఖానస ఆగమము, శాక్త్యేయాగమము, ఇంకా ఇతర ఆగమాల గురించి చెప్పారు. అటువంటి ఆగమాలలో వైఖానస ఆగమము ఒకటి. ఈ వైఖానస ఆగమానికి ఋషి విఖనసుడు. విఖనస మహర్షి చేత

రచించబడినది కావున దీనికి వైఖానస ఆగమమని పేరు వచ్చింది. వేదములన్నింటినీ మధించడం చేత 'విఖనస' శబ్దం ఏర్పడుతుందని పండితులు చెప్పియున్నారు. విఖనస మహర్షి ప్రణీతమైన గ్రంధాలూ, వారి శిష్యులు భృగు, అత్రి, మరీచి, కశ్యప మహర్షులు నలుగురూ వ్రాసిన గ్రంధాలు మనకు ఆధారాలు. ఇప్పుడు ఈ గ్రంధాల ప్రకారమే అనగా వైఖానస ఆగమము ప్రకారంగా అనేక ఆలయాల్లో, పూజ అర్చనాదులు జరుగుతున్నవి. తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ ఆగమాల్లో కొన్ని భాగాల్ని పుస్తకాలుగా అచ్చువేసి అందరికీ అందుబాటులోకి తెచ్చారు. ఈ గ్రంధాలలో విఖనస మహర్షి వ్రాసిన "కల్పసూత్రం" చాలా విశేషమైనది. ఇదే కాక వారి శిష్యులైన నలుగురు ఋషులు వ్రాసిన గ్రంధాలు కూడా చాలా ఉన్నాయి. ఇవన్నీ ఋషిప్రణీతమైనవి. వైఖానస సిద్ధాంతంలో ముఖ్యంగా నారాయణుడే పరబ్రహ్మగా చెప్పారు. నారాయణుడి నుంచి అభివ్యక్తమైన వ్యూహాలు కొన్ని ఉన్నాయి. ఆ వ్యూహాలు – విష్ణు, పురుష, సత్య, అచ్యుత, అనిరుద్ద అనే నామాలతో తెలియబడుచున్నవి. మహాభారతంలో కూడా ఈ విషయం చెప్పబడింది :

**కంద్వతః అర్చనే యెని మూర్తః కి సదృపే**
**వైఖనసః కథం బృయెః కథం వాః**
**పాంచరాత్రెనః విష్ణుంచ పురుంషం చ అచ్యుత**
**యుదిష్టర అనిరుద్దచ మి ప్రారుః**
**వైఖానస విరోచనః దెవే వైఖనస సూత్రే**
**యో ధర్మ ప్రకీర్తైవాః సరైస్వ ధర్మో అనుష్ట సూత్ర కారణ విచారణః**

అని మహాభారతంలో ఈ విఖనస మహర్షి చేత రచించబడిన అయిదు వ్యూహాలు దీంట్లో ఉన్నాయని తెలుస్తుంది. భగవంతుడిని ఎలా ఆరాధించాలి, వాటి యొక్క మూర్తి రూపాలు ఏలా ఉంటాయి అని వైఖానసులు అడుగగా భగవంతుడు ఇచ్చిన సమాధానం –

**"విష్ణుం పురుషం సత్యంచ అచ్యుతంచ యుదిష్టర**
**అనిరుద్దంచ మాం ప్రహూమూ వైఖనస విరోచనాః".**

అనగా భగవంతుడు చెప్పిన పై శ్లోకానికి అర్థం 'ఈ విఖనస శాస్త్రం తెలిసినవారు, ఈ శాస్త్రాన్ని అనుసరించి అయిదు వ్యూహాలద్వారా నన్ను తెలుసుకొంటున్నారు.

వైఖానస శాస్త్రంలో చెప్పబడిన ధర్మాలన్నీ అందరిచేత అనుష్ఠించబడుచున్నవి. ఋషులు, మునులు అత్యంత దయామయులు. కనుక వాళ్లు చెప్పినదాంట్లో ఎటువంటి అసత్యం ఉండదు. కాబట్టి వాటిని తప్పక అనుష్ఠించటం మన ధర్మం. ఈ వైఖానస కల్ప వృత్తం బహు ప్రమాణికమైనదై బహునామాలతో వ్యవహింపబడి ఉన్నది. వైఖానస ధర్మ సూత్రంలో నారాయణుడే పరతత్వమని నిష్కర్షగా అనేక ప్రమాణాలతో విఖనస మహర్షి చక్కగా నిరూపించారు. యజ్ఞ స్వరూపుడైన విష్ణువు యొక్క పూజా విధానాన్ని, వైఖానస కల్ప సూత్రములు విశేషముగా తెలిపినవి. అందుకనే అష్టాదశ కల్ప సూత్రములలో వైఖానస కల్ప సూత్రం స్వయం సంపూర్ణమై సర్వాంగ సుందరంగా ఉంది అని ఇతర సూత్రకారులు కూడా దీన్ని మెచ్చుకున్నారు. కల్పసూత్రాలు అనేకం ఉన్నప్పటికీ విఖనస మహర్షి కృతమైన వైఖానస కల్పసూత్రాలు సంపూర్ణమైనవి. లోకంలో ఉన్న ధర్మములు – 1. శారీరక సంస్కారాలు, 2.దైవ సంస్కారాలు. శారీరక సంస్కారాలు ఏ విధంగా ఎవరు ఆచరించాలో, ఏవి ఆచరించకూడదో ఇవన్నీ "కల్పసూత్రం" లో చెప్పబడ్డాయి. లోకంలో దైవ సంబంధమై ఆచరించవలసిన విషయాలూ, అదేవిధంగా మనుష్యులు ఆచరించవలసిన కర్మ సంబంధమైన విషయాలు ఈ కల్పసూత్రంలో వున్నాయి. కాబట్టి శ్రీ గురుదేవుల ప్రవచనం వల్ల మీతో పాటు నాకు ఉపయోగం ఉన్నది అని డా. శ్రీ హయగ్రీవాచార్యులు ముగించారు.

## శ్రీగురుదేవుల ప్రవచనం

ఆగమ శాస్త్రం అంటే తెలియనివారికీ, పామరులకూ పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో వివరణాత్మకంగా వ్యవహారికమైన తేలికైన తెలుగులో ఈ యజ్ఞం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచేత, టీచర్లు చేత పరిశోధన వ్యాసం

వ్రాయించాను. దీనివలన శాస్త్రం వల్లించటమే కాకుండా, సవిమర్శగా అర్థం చేసుకోవడానికి వీలు వుంటుంది. ఎవరైనా మనల్ని ఆగమశాస్త్రం గురించి ప్రశ్నిస్తే లేక మనకే సందేహం కలిగితే, దాన్ని వివరించి అర్థం చేసుకోగలగటానికి వీలుండే విధంగా జిజ్ఞాసాత్మకంగా పరిశోధన చేయాలి.

## బ్రహ్మ శబ్ద వివరణ

జిజ్ఞాస అంటే వ్యాసుల వారు బ్రహ్మసూత్రం లో మొదట చెప్పినట్టు "అధాతో బ్రహ్మ జిజ్ఞాస". బ్రహ్మ అంటే అందరికి తెలుసు. అది లఘువుగా సరిపోదు. జిజ్ఞాసాత్మకంగా ఈ బ్రహ్మ అంటే ఏమిటి? తెలుసుకోవాలి. చాలామంది బ్రహ్మ అంటే బ్రహ్మదేవుడు అని తేలికగా తీసుకొనే మాట కాదు. బ్రహ్మ అంటే చతుర్ముఖ బ్రహ్మ కాదు. ఆయన వేరే. బ్రహ్మసూత్రాలలో చెప్పబడిన పరమాత్ముడైన నిర్గుణ పరబ్రహ్మ వేరే. అలాగే భగవద్గీతలో ఈ బ్రహ్మ అనే శబ్దాన్ని అయిదు రకాలుగా వాడినారు. బ్రహ్మత్వాన్ని పొంది బ్రహ్మజ్ఞానం పొందిన జీవుడికి కూడా బ్రహ్మ శబ్దం ఉపయోగించారు. ఈ విశ్వవ్యాప్తి అయిన భగవత్ చైతన్యాన్ని కూడా బ్రహ్మ అంటారు. అట్లాగే మహానుభావులను సంభోదించే ముందు "బ్రహ్మన్" అంటారు. అట్లాగే ఇక్కడ యాజ్ఞీకం చేసేటప్పుడు 'కుర్చి'ని అభిమంత్రించే బ్రహ్మగా బ్రహ్మకృత్యం చేస్తారు. కాబట్టి అతనిని కూడా బ్రహ్మ అని చెపుతారు. ఆ చెప్పేటప్పుడు దీంట్లో దేన్ని గురించి చెప్పబడుతోందో సవిమర్శంగా అర్థం చేసుకోవాలి. అంటే శ్రౌతంలో యాజ్ఞీకకాండలో బ్రహ్మకృత్యం గురించి గనక చెప్తే బ్రహ్మకి స్థానం కల్పిస్తున్నాం. అక్కడ ఆ స్థానం కల్పించిన బ్రహ్మ వేరు. బ్రహ్మ సూత్రాలలో చెప్పబడిన పరబ్రహ్మతత్వమైన బ్రహ్మ వేరు. ఇది ముందు మనం తెలుసుకోవాలి. లేకపోతే చాలా మంది బ్రహ్మ అనే శబ్దానికి ఒకే అర్థం ఉందనుకుని సర్వత్రా పొరపడతారు. యాజ్ఞీకం చేసేటప్పుడు మనం 'బ్రహ్మకుర్చి'(దర్భల కట్ట) పెడుతున్నాం. శాస్త్రంలో 36 అంగుళాల పొడవుగల దర్భలతో బ్రహ్మకుర్చిని ఏర్పాటు చేయాలని చెప్పబడింది. ఈ బ్రహ్మకుర్చితో బ్రహ్మను ఆవాహన చేయమని ఒక చోటును నిర్ణయిస్తారు. ఇక్కడ ఒక ప్రశ్న

ఉదయిస్తుంది. ఈ బ్రహ్మ, బ్రహ్మసూత్రాలలో చెప్పబడిన నిరాకారుడై విశ్వమంతా వ్యాపించి ఉండే బ్రహ్మ ఒకటేనా? అంటే ఇద్దరూ ఒకటి కాదు.

## కల్పం

కల్పోక్త ప్రకారం 'కల్ప'మనగా అర్థం : "ఛంధః పాదః కల్ప హస్తః తధా వ్యాకరణాననాం" అని చెప్పబడింది. వేద పురుషుడు ఒక ఆకారం ధరించినట్టుగా భావన చేస్తే, ఆయనకు **పాదములు ఛంధస్సు** , ఆయన అన్ని పనులు చేసే **హస్తములు కల్పము.** ఆయన భాషణ,అంటే **మాట్లాడే భాష – వ్యాకరణం,** శీక్షాదనో, వినడం – శబ్దం సరిగా వినపడిందో లేదో శబ్దాన్ని బట్టి అర్థం మారుతుంది అదే శిక్షా. అంటే ఒక స్వరాన్ని నొక్కి పలికితే అర్థం మారుతుంది. ఉదాత్తం చేస్తే మారుతుంది. అనుదాత్తం చేస్తే మారుతుంది. **స్వర ఉచ్ఛారణ బట్టి అర్థభేధాన్ని చెప్పేది "శిక్షా".** జరగబోయేదాన్ని ముందుగా తెలిపేది జ్యోతిషం. కంటితో చూసేందుకు ప్రత్యక్షంగా సూర్య, చంద్రుల సాక్షి. కళ్ళుకు కనబడేది శాస్త్రం. కాబట్టి **జ్యోతిషం కళ్ళు** అన్నారు. నడిచేది నడక కాబట్టి ఛందస్సును పాదములన్నారు. కల్పమనగా హస్తములు. హస్తములే వేదపురుషునికి కల్పములు.

### ఒకే మంత్రానికి కల్పం తెలిపే ఉపయోగాలు

వేదంలో మంత్రభాగం ఉంది. ఆ మంత్రభాగం జపం చేసేందుకు, ధ్యానం చేసేందుకు ఉచ్ఛారణకు, మనం చదువుకోవటానికి, అధ్యయనం చేయటానికి, అంతే కాకుండా మంత్రం చెబుతూ హోమం చేయడానికి ఉపయోగిస్తుంది. కనుక కల్పము వేదపురుషునికి కరములు (చేతులు) వంటివి. ఉదాహరణకు పురుషసూక్తం తీసుకుందాం. పురుషసూక్తాన్ని అనేక విధాలుగా ఉపయోగిస్తాం. పురుషసూక్తం అధ్యయనం చేస్తున్నప్పుడు హోమం చేసే మంత్రాలుగా ఉపయోగిస్తాం. దేవతలను పూజించేటప్పుడు పురుషసూక్త విధానాన్ని ఉపయోగిస్తాం. ఈ క్రియా కలాపంలో ఉపయోగించేది పురుషుడిని కాదు. పూజకు పురుషసూక్తన్ని మంత్ర పరంగా ఉపయోగిస్తాం. అందువలన

వేదమంత్రాలను రకరకాల ప్రక్రియలలో ఉపయోగించుకోవచ్చును. ఏవిధంగా అంటే పూజకు, అభిషేకానికి, కళ్యాణానికి ఇతర అనేక సంస్కారాలకు పురుషసూక్తాన్ని వాడుకుంటున్నాము. పురుషసూక్త మంత్రాన్ని కళ్యాణోత్సవం చేసేటప్పుడు అందులో భాగంగా వరుడికి కాళ్ళు కడిగేటప్పుడు ఒక మంత్రం, కన్యాదానం చేసేటప్పుడు మరొక మంత్రం, సూత్రధారణ చేసేటప్పుడు ఇంకొక మంత్రమును ఉపయోగించి కళ్యాణమును జరిపిస్తాం. అంటే ఒక వేదమంత్రాన్ని అనేక విధాలుగా ప్రయోగించినప్పుడు ఆ మంత్రం చెబుతూ ఏమి చేయాలో (క్రియా భాగం) చెప్పేదే కల్పము. ఇది విమర్శగా తెలియకపోతే గందరగోళంగా ఉంటుంది.

కల్పంలో యాజ్ఞీకానికి సంబంధించినవి శ్రౌతములు. ఇవి శృతికి (వేదము) సంబంధించినవి. అంటే – చయనము, దృష్టి, అధ్వరము, దర్శి, పూర్ణిమాసేష్టి ఇటువంటి యజ్ఞములు, వేదంలో చెప్పిన శ్రౌతములు, ఇవి కర్మకాండ ప్రకారం చేసేవి.

## శ్రౌతము – స్మార్తము

శ్రౌత స్మార్తముల రెండిటికి భేదము తెలుసుకుందాం. ప్రత్యక్షంగా వేదము నుండి ఉద్భవించేది, శృతి ప్రమాణమైనది శ్రౌతము. అది(అనగా వేదాన్ని) విన్నటువంటి మహర్షులు చెప్పిన వాక్యాన్ని స్మృతి అంటారు. శృతి వేరు స్మృతి వేరు. విన్నది గుర్తుపెట్టుకొని మళ్లీ జ్ఞాపకం ఉంచుకొని దాన్ని అనుసంధానం చేసి ఈ ఋషులు మనస్సుతోటి విమర్శ చేసి మనకు వివరణాత్మకంగా చెప్పేది స్మృతి. అంటే మునుల యొక్క జ్ఞాపకాన్ని ఉపయోగించి విన్నది, ధారణ చేసి చెప్పేది స్మృతి. సరాసరి భగవన్ముఖం నుండి వచ్చేది శృతి. వీటిపై ఆధారపడి వున్న వైదిక కర్మలు రెండు రకాలు. అవి శ్రౌత, స్మార్తములు. శృతి ప్రధానమైన కర్మలు శ్రౌతములు. స్మృతి ప్రధానమైన కర్మలు స్మార్తములు. ఇవి మహర్షి ప్రోక్త ప్రమాణాలు. ఎందుకంటే మహర్షులే స్మృతి కర్తలు కాబట్టి. ఆగమము స్మృతి. మహర్షి ప్రోక్త ప్రమాణామైనది. అంటే మహర్షులు కూడా పరమాత్మనే

ఆధారంగా చెప్తుతారు. కాని సరాసరి వేదంలో భాగంగా వచ్చినటువంటిది శృతి. మహర్షుల నుంచి వచ్చినది స్మృతి. ఈ స్మృతి కర్తలలో మనువు, మనుస్మృతి చేశారు. కాబట్టి వాళ్ళందరూ స్మృతి కర్తలు. అందులో నిత్యనైమిత్తికంగా నిత్యం చేసుకొనే కర్మలు, నైమిత్యకర్మలు. పర్వకాలంలో చేసుకొనేటటువంటి పౌర్ణమి, అమావాస్యలలో చేసే కర్మలు, సంవత్సరం ఆరంభం లో చేసే (సావనం, సవనం) కర్మలు, ఈ విధంగా అనేక కర్మలు చెప్పబడి వున్నాయి. ఇదీ వేదంలో వున్న కర్మకాండ.

వేదకాలంలో మొదట సత్యయుగంలో మహర్షులు దివ్యదృష్టితో పరమాత్మను సరాసరి చూడగలిగే శక్తి గలవారు. కాబట్టి ఈ పరమాత్మ ఎలా ఉంటాడో, అసలు ఉండడో లేడా అని మనకు ఇప్పుడు కలిగే అనుమానాలన్ని వాళ్ళకు కలుగలేదు. ఎందువల్లనంటే వారు తపస్సు శక్తి చేత ప్రత్యక్ష దర్శనం పొందగలిగారు కాబట్టి. తరువాత యుగాలలో ఈ శక్తి నశించినపుడు పరమాత్మ ఎలా ఉంటాడో మనం చూడలేం కాబట్టి పరమాత్మ ఇలా ఉంటాడని ఋషి ప్రోక్తంగా చెప్పబడిన శాస్త్రములే 'ఆగమములు' . ఋషులకి ఈ ఆగమములు ఎందుకు అక్కర్లేదంటే వారు నేరుగా చూడగలరు కాబట్టి. చూడలేని మనకు ఈ పరమాత్మకు 'మూర్తి' కల్పన చేశారు. మూర్తి కల్పన అంటే – పరమాత్మ ఒక్క రీతిగా వుండరు. సృష్టి మొత్తం అంతా ప్రళయం అయిపోయినపుడు బ్రహ్మకల్పం, బ్రహ్మ కూడా నశించును.(లయం అగును). అపుడు పరమాత్మ ఉంటాడు. ఎక్కడికీ పోడు. నిర్గుణ నిరాకారంగా ఉండే పరతత్వం అది కూడా పరమాత్మయే. బ్రహ్మాండం ఒక అండం అనుకుంటే "మహాదండ భూమేకం ప్రజాననం బీజమవ్యయం" ఆ అండం నుండి సమస్త సృష్టికి బీజమైన బ్రహ్మాడం తయారై అందులో నుండి సృష్టి ప్రారంభమవుతుంది. ఇందులో పరమాత్మ ఒకరకంగా ఉంటాడు. రెండవదశ ఈ అండం వృద్ధిపొంది కోట్లకొలది సంవత్సరాల తరువాత ఎట్లా అయితే కోడి గుడ్డు పగిలి అందులో నుంచి పిల్ల వచ్చినట్లుగా ఈ అండం బద్దలై బ్రహ్మాడంలో నుంచి పరమాత్మ యొక్క మొదటి సాకార మూర్తి బయట పడింది. అది ఇప్పుడు ఈ విగ్రహారాధన ఆగమశాస్త్రంలో

చెప్పబడిన పరతత్వానికి పరవాసుదేవునికి విగ్రహస్వరూపానికి ఆధారం. దీనికి ప్రమాణంగా పురుషసూక్తంలో ఈ వర్ణన చేయబడివున్నది. ఆ పురుషుడిని మనం చూడలేము కాబట్టి ఈ పురుషుడిని మనం సహస్ర శీర్షాలతో ఆలయంలో పెట్టలేము. కాబట్టి దీనికి ప్రత్యామ్న్యాయంగా, భగవంతుడి యొక్క నిరాకారమైన శక్తిని అంటే మన మనస్సులాగా, కాలం లాగా, నీటి ఆవిరి లాగా, ఆకాశం లాగా, ఒక గోచరం కానటువంటి శక్తికి విమానం పైన కలశం పెట్టాం. అవి ఆ శక్తిని ఆకర్షిస్తాయి. అవి తీసుకొస్తాయి. అందుకనే ఈ కలశం ధ్వజస్థంభం పైన పెట్టాం. గోపురం పైనా పెట్టాం. సైన్సు పరంగా చూస్తే ఇంట్లో రేడియోకి ఒక ఏరియల్ పెడ్తాము. ఆ ఏరియల్ ద్వారా శక్తిని కరెంటు లాక్కుంటుంది. లేకపోతే ప్రోగామ్ రాదు. అట్లా భగవంతుడి ప్రోగ్రామ్ ఆలయాలకు రావాలంటే ఏరియల్ లాగా సహాయపడేదే ధ్వజస్తంభం. అందులో నుంచి కరెంటులా వచ్చేది భగవంతుని యొక్క చైతన్యరూపం.

## చైతన్యశక్తి వున్న అనేక రూపాలు వాడుకలు

మనం ఒకసారి కరెంటు తీసుకుంటే దాన్ని నాలుగు విధాలుగా వాడుకుంటాము. ఒకటి లైటు క్రింద, ఒకటి ఫ్యాన్ క్రింద, ఇంకొకటి మైకు క్రింద మరొకటి స్పీకర్ క్రింద వాడుతున్నాం. అదే మనం వేసవికాలంలో ఎయిర్ కండిషనర్‌కు కూడా వాడుతున్నాం. అంటే పంచకర్మలు ఐదు పనులు దానిచేత చేయిస్తున్నాం ఒకే శక్తి వల్ల. ఒకే కరెంటు మనం పైనుండి లాక్కొని ఒక దాంతో వేడికోసం హీటర్ ని పెట్టాం. ఇంకో దాంట్లో కూలర్‌ని పెట్టాం. ఎయిర్‌కండీషనర్‌ని పెట్టాం. ఒకదానికొకటి (Opposite) వ్యతిరేకమైనటువంటి ఫలితాలను నిస్తాయి. అయినా రెండు ఒకే శక్తి వలన పనిచేస్తున్నాయి. అలానే భగవత్ శక్తి జ్యోతిగా (లైట్) వెలుగు ఇస్తుంది. ఇలాగే భగవంతుని శక్తిని ఐదు విధాలుగా విభాగం చేసి పంచాయతనం చేశారు.

## పంచాయతన ఆరాధనా విధానం

ఈ భగవత్ శక్తిని ఐదు విధాలుగా విభజించారు. అందుకని

**“ఆదిత్యమంబికాం విష్ణుం గణనాథం మహేశ్వరం”** అని ఈ పంచాయతనం వర్ణించబడి వుంది. ఈ విధంగా అయిదునూ పంచాయతనం. ఈ ఐదూను పరమాత్మలోని అంశములే. అందులో ‘శక్తి’ విభాగాన్ని అమ్మ అన్నారు. ఇందులో మనం ఏది కావాలో అది తీసుకోవటం కోసం ఇన్ని రకాల ఆగమాలు. శైవాగమం, శాక్తేయ ఆగమం, వైష్ణవ ఆగమంగా ఏర్పడ్డాయి. ఇవి వచ్చిన తర్వాత వైష్ణవాగమంలో కూడా ఈ విష్ణువు, పరమాత్మయైన విష్ణుమూర్తి యొక్కశక్తి ఒక రకమైనది కాదు. శ్రీమన్నారాయణుడు పరతత్వంగా ఉన్నపుడు నిర్గుణ, నిరాకార, నిశ్చలమైన అది అంతములేని స్థితిలో ఉంటుంది. దానిలోంచి బ్రహ్మనారాయణః, విష్ణుశ్చ నారాయణః, శంకరచ్చ నారాయణః, కాలచ్చ నారాయణః, అంతర్ బహిచ్చ నారాయణః, నారాయణం వేదం సర్వం యద్భూతం యశ్చభవ్యం అని చెప్పారు. ఇన్ని రకాలుగా ఉన్నాడు భగవంతుడు. కనుక ఇన్ని రకాలు ఒకదాని కొకటి విడకొట్టుకొని మనం యజ్ఞంలో చేసేదే కర్మకాండ. ఇది ఎలక్ట్రిషియన్‌కే తెలుస్తుంది. కాని ఏ కరెంట్ తీగను తీసి మైకు పెట్టాలో, ఏ కరెంటు తీగను తీసి లైట్ పెట్టాలో ఇది తెలిసిన వాడే శ్రౌతి. దీనిది దానికి, దానిది దీనికి కనెక్షన్ పెట్టటానికి లేదు.

## హోమ విధులు

అందువల్ల హోమం చేసేటప్పుడు కూడా “ఉత్తరోదో నిధయత” ఉదయ్నంచే తీసుకురావాలి. “అంగారానిరూహ్య” నిప్పుల్లో కొందరి గురించి వేరు చేయాలి. అలాగే అందరి దేవతలు ఒక్కటైనప్పటికి హోమం చేసేటప్పుడు “రుద్రాయ స్వాహ అపపుస్యవ్య” స్మరించి హోమం చేసేటప్పుడు చేయి కడుక్కోమన్నారు. అంటే ఒక్కొక్క శక్తిని ఉద్ధేశించి మనం ఆహుతులు వేస్తునప్పుడు డాక్టర్ ఎట్లాయితే మన శరీరం అంతా ఒకటైనప్పటికి రోగ భాగాలు ముట్టుకొన్నప్పుడు సబ్బుతో చేయి కడుకున్నట్టుగా, “అపఉపశృశ్చ” అట్లాగే కత్తులు అవన్నీ కూడా నిప్పుల్లో పెట్టి కాలుస్తున్నారు. ఇంజక్షన్‌లు, ట్యూబులు దగ్గర నుంచి అందుకని “సంతాభ్యా” “ప్రదితాభ్యా” అన్నారు మళ్లీ. పునః ప్రతిభ్యాః మళ్ళీ సన్నిద్రోహ్య,

ఇవన్నీ యజ్ఞ పరికరాలను పరిశుద్ధి చేయటం కోసం చెప్పినవి. ఈ పరిశుద్ధి బాహ్య పరిశుద్ధి, మంత్ర పరిశుద్ధి, అంతః పరిశుద్ధి అని ఐదు రకాలుగా పరిశుద్ధులు చెప్పబడ్డాయి. ఇందులో గృహ్యసూత్రాలు, శ్రౌతా సూత్రాలు, స్మార్తసూత్రాలు, కల్పసూత్రాలు, యోగసూత్రాలు, బ్రహ్మసూత్రాలూ ఉన్నాయి.

*(1999 జనవరి సంక్రాంతి సమయంలో శ్రీమన్నారాయణ యజ్ఞం నందు శ్రీ గురుదేవులు యిచ్చిన ప్రవచనం ఆధారంగా)*

**ఓం శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః**

# శిక్షా ప్రాతిశాఖ్యల విశిష్టత

**- రేమెళ్ళ వేంకటరామకృష్ణ శాస్త్రి**

భారతదేశము వేదభూమి. వేద విజ్ఞాన భాండాగారము. వేదకాలము ఇదమిత్థముగ చెప్పజాలము. ప్రతికల్పాది యందును బ్రహ్మనిశ్వాసమునుండి వేదములుద్భవించుచున్నవి. వేదమంత్రములకు ద్రష్టలేకాని కర్తలుండరు. అనాదిగావస్తూన్న వేదముల అర్థము కాలక్రమములో దురవగాహమగుటను గుర్తించి మనప్రాచీన మహర్షులు వేదాంగములను రచించారు. ఈ వేదాంగ ములు ఆరు-

**శిక్షా వ్యాకరణం ఛన్దః నిరుక్తం జ్యౌతిషం తథా**
**కల్ప శ్చేతి షడఙ్గాని వేదస్యాహుర్మణీషిణః**

ఈ వేదాంగాల ఆధారంగానే సాయణాదులు వేదభాష్యం రచించారు. అందువల్ల వేదార్థజ్ఞానానికి ఈ షడంగాల అధ్యయనం తప్పనిసరి అని గుర్తించాలి. ఈ షడంగాలను వేదపురుషుని అవయవాలుగా గుర్తించారు-

**ఛన్దః పాదౌ తు వదస్య హస్తౌ కల్పోథ పఠ్యతే,**
**జ్యోతిషామయనం చక్షుః నిరుక్తం శ్రోత్రముచ్యతే.**
**శిక్షా ఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్**
**తస్మాత్ సాఙ్గ మధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే.**

వేదానికి పాదాలు ఛన్దస్సు. కల్పము(శ్రౌత ధర్మ గృహ్య శుల్బ సూత్రములు) చేతులు. జ్యౌతిషము కన్ను. నిరుక్తము చెవి. శిక్ష ఘ్రాణము(నాసిక). వ్యాకరణం ముఖము. అందువల్ల ఈ ఆరు అంగాలతో కూడిన వేదాధ్యయనం వల్ల బ్రహ్మలోకాన్ని పొందుతాడు. భారతీయుల విశ్వాసం ప్రకారం ప్రతిమానవుడూ ధర్మార్థకామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను సాధించాలి. అందులో మోక్షం(బ్రహ్మలోకం) మానవజీవిత పరమార్థం. దాన్ని సాధించాడానికి సాంగవేదాధ్యయనం చెయ్యాలి. లేదా దాని సారాన్ని గ్రహించాలి. అందుకు ప్రాథమికంగా సంస్కృతాధ్యయనం

అవసరం. అందులో భాగంగా వేదాంగాల విజ్ఞానమూ అవసరం. అందులో భాగంగా పాణినీయ శిక్షను గురించి తెలిసుకుందాం.

**శిక్షాశబ్ద వ్యుత్పత్తి:**

శిక్ష విద్యోపాదానే అను ధాతువునుండి శిక్షాశబ్దం ఏర్పడింది. శిక్ష్యన్తే వేదనీయత్వేన ఉపదిశ్యన్తే స్వర వర్ణాదయః యత్ర అసౌ సా విక్షా అని వ్యుత్పిత్తి. అంటే వేదభాషకు సంబంధించిన స్వరము, వర్ణములు మున్నగు అంశాలను శిక్ష బోధిస్తుందని భావం.

**శిక్షా భేదములు:**

శిక్షలు పలువురిచే రచింపబడ్డాయి.

ప్రథమం వ్యాసశిక్షా తు లక్ష్మీశిక్షా ద్వితీయకా,

భారద్వాజీ తృతీయా తు శిక్షారణ్యా తురీయకా.

పఞ్చమీ శమ్భుశిక్షా చచ షష్ఠీ చాపిశలీ తథా,

సప్తమీ పాణినే శ్శిక్షా చాష్టమీ కౌహలే స్తథా.

వాసిష్ఠ శిక్షా నవమీ నవ శిక్షాః ప్రకీర్తితాః.

ఇదే విధంగా మరోచోటకూడా వ్యాస లక్ష్మీ భరద్వాజ శమ్భు ఆపి శలి కౌహలేయ కలా అత్రి అరణ్య శిక్షలు కలవని చెప్పబడింది.

**శిక్షా లక్షణము:**

శిక్షాలక్షణము తైత్తిరీయోపనిషత్తు–శిక్షావల్లిలో ఇలా చెప్పబడింది – 'శీక్షాం వ్యాఖ్యాస్యామః, వర్ణః, స్వరః, బలం, సామ, సన్తానః ఇత్యుక్తః శీక్షాధ్యాయః' అని. దీనిని సాయణాచార్యులు ఋగ్వేద భాష్యభూమికలో ఇలా వ్యాఖ్యానించారు – వర్ణః అకారాదిః. స్వరః ఉదాత్తాదిః. మాత్రా హ్రస్వాదిః బలం స్థాన ప్రయత్నౌ. సామ శబ్దేన సామ్యముక్తమ్. (అతిద్రుత అతివిలంబిత గీత్యాదిదోషములు లేకుండా, మాధుర్యాదిగుణయుక్తమైన ఉచ్చారణను సామ్యమని అంటారు.) సన్తానః సంహితా ఈ ఆరు విషయాలను గురించి చెప్పేదే శిక్షాశాస్త్రం.

ఈ శిక్షాగ్రంథాలలో పాణినీయం శిక్ష చాల ప్రసిద్ధమైనది, సమగ్రమైనదికూడా. దానిలో :-

1. వాగుత్పత్తి ప్రకారము 2. వర్ణములు 3. వర్ణ బేదములు

4. స్థానకరణవివేకము(బలము) 5. పాఠకగుణములు

6. పాఠకదోషములు 7. వర్ణోచ్చారణ విధి (సామ్యము)

8. ఉచ్చారణదోషాలు అనే ఏనిమిది అంశాలు వర్ణించబడ్డాయి. క్రమంగా వాటిని వివరంగా తెలిసికొందాం.

**1. వాగుత్పత్తి ప్రకారము**

**ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనో యుఙ్క్తే వివక్షయా**
**మనః కాయాగ్ని మాహన్తి స ప్రేరయతి మారుతమ్.**
**మారుత స్తూరసి చరన్ మన్ద్రం జనయతి స్వరమ్**
**ప్రాతస్సవనయోగం తం ఛన్దోగాయత్రమాశ్రితమ్. (శ్లో.6,7)**

**సోదీర్ణో మూర్థ్న్యభిహతః వక్త్ర మాపద్య మారుతః**
**వర్ణాన్ జనయతే(తేషాం విభాగః పఞ్చధా స్మృతః) (శ్లో.9)**

మనలో ఉన్న జీవుడు బుద్ధితో విషయాలను గ్రహించి వానిని గురించి చెప్పదలచినవాడై మనస్సును ప్రేరేపిస్తాడు. ఆపై మనస్సు శరీరంలో ఉండే అగ్నిని తట్టుతుంది. ఆ అగ్ని వాయువును ప్రేరేపిస్తుంది. ఆ వాయువు మంద్రస్వరాన్ని పుట్టిస్తుంది. ఆ స్వరము ప్రాతస్సవనవేళలో గాయత్రీమంత్రాన్ని ఆశ్రయించి ఉంటుంది. వాయువు ధ్వనితరంగాలుగా మారి శ్రోతకు వినబడే శబ్దరూపం చెందడానికి ముందు మూడవస్థలుంటాయి. వాటిని పరా పశ్యన్తీ మధ్యమా అని అంటారు. నాల్గవది వైఖరీ.

**పరా వాఙ్మూలచక్రస్థా పశ్యన్తీ నాభిసంస్థితా**
**మధ్యమా హృదయారూఢా వైఖరీ శ్రోత్రగోచరా.**

ఇందులో వైఖరీ మాత్రమే చెవికి వినబడేది, శ్రోతకు అది మాత్రమే తెలుస్తుంది. వక్తకు మధ్యమా వైఖరులు రెండూ తెలుస్తాయి. పశ్యన్తి యోగులకుమాత్రమే తెలుస్తుంది. పరా వాయురూపమైనది. అది ఎవరికీ

గోచరంకాదు.

వర్ణములు ఈ విధంగా లెక్కించబడ్డాయి –

| | |
|---|---|
| అచ్చులు | 21 |
| స్పర్శములు | 25 |
| య ర ల వ శ ష స హ | 8 |
| యమములు | 4 |
| అనుస్వార విసర్గములు | 2 |
| జిహ్వామూలీయోపధ్మానీయములు | 2 |
| దుఃస్పృష్టము, ప్లుతల్కారము | 2 |
| మొత్తము | 64 |

దుఃస్పృష్టమును వర్ణాంతరముగ లెక్కింపకున్నచో 63. రెండచ్చుల మధ్యనున్న ల కారమును దుస్పృష్టమని అంటారు.

**2. వర్ణముల గణన:**

**త్రిషష్టి శ్చతుష్షష్టిర్వా వర్ణాః శమ్భుమతే మతాః**
**ప్రాకృతే సంస్కృతే చాపి స్వయం ప్రోక్తాః స్వయంభువా**
**స్వరా వింశతి రేకశ్చ స్పర్శానాం పఞ్చవింశతిః**
**యాదయశ్చ స్మృతా హ్యష్టౌ చత్వారశ్చ యమాః స్మృతాః**
**అనుస్వారో విసర్గశ్చఃకఃపౌ చాపి పరాశ్రితౌ**
**దుఃస్పృష్ట శ్చేతి విజ్ఞేయః లుకారః ప్లుత ఏవ చ.(శ్లో.3,4,5)**

**3. వర్ణభేదములు**

వర్ణభేదములు 5 విధాలుగా ఏర్పడతాయి – స్వర, కాల, స్థాన, ప్రయత్న అను ప్రదాన భేదములచే వర్ణములు ఏర్పడతాయి.

**స్వరతః కాలతః స్థానాత్ ప్రయత్నానుప్రదానతః**
**ఇతి వర్ణవిదః ప్రాహుః నిపుణం తన్నిబోధత. (శ్లో. 10)**

1. స్వరతః – ఉదాత్తశ్చానుదాత్తశ్చ స్వరితశ్చేతి స్వరాస్త్రయః
2. కాలతః – హ్రస్వో దీర్ఘో ప్లుత ఇతి కాలతో నియమా అచి (శ్లో.11)
3. స్థానతః – అష్టౌ స్థానాని వర్ణానామ్ ఉరః కణ్ఠః శిరస్తథా

జిహ్వామూలం చ దన్తాశ్చ నాసికోష్ఠౌ చ తాలు చ.(శ్లో. 13)

4. ప్రయత్నతః – అచో స్పృష్టాః యణస్త్వీషత్ నేమ స్పృష్టాః శలః స్మృతాః

శేషాః స్పృష్టాః హలః ప్రోక్తాః నిబోధానుప్రదానతః(శ్లో. 38)

5. అనుప్రదానతః :-

అమో నునాసికా న హ్రౌ నాదినోః ఝషః స్మృతాః
అషన్నాదాః యణో జశ్చ శ్వాసినస్తు ఖఫాదయః
ఈషచ్ఛ్వాసాంశ్చరో విద్యాత్ (గోర్ధామైతత్ పచక్షతే)
దాక్షపుత్రపాణినినా యేనేదం వ్యాపితం భువి. (శ్లో39ఇ 40)

1. ఉదాత్త అనుదాత్త స్వరిత భేదముచే అచ్చులు మూడు విధాలు
2. హ్రస్వ దీర్ఘ ప్లుతములని కాలభేదముచే మూడు విధాలు
3. ఉచస్సు, కంఠము, శిరస్సు, జిహ్వామూలము, దంతములు, నాసిక, ఓష్టము, తాలువు 1 అను (8) స్థానభేదములచే వర్ణభేదము
4. అస్పృష్ట(వివృత), ఈషత్స్పృష్ట, ఈషద్ వివృత, స్పృష్టములను ప్రయత్నభేదములచే వర్ణభేదము.
5. ఈషన్నాద, నాద, శ్వాస, ఈషత్ శ్వాసములను బాహ్యప్రయత్న భేదములచే వర్ణభేదము.

**4.స్థానకరణ వివేకము:-**

**హకారం పఞ్చమై ర్యుక్తం అన్తస్థాభిశ్చ సంయుతమ్**
**ఉరస్యం తం విజానీయాత్ కణ్ఠ్యమాహురసంయుతమ్**
**కణ్ఠ్యావహావిచుయశాః తాలవ్యా ఓష్ఠజా వుపూ,**
**స్యుర్మూర్ధన్యా ఋటురషాఃదన్త్యా లుతులసా స్మృతో బుధైః**
**ఏ ఐ తు కణ్ఠతాలవ్యౌ ఓ ఔ కణ్ఠోష్ఠజౌ స్మృతౌ**
**అనుస్వార యమానాం చ నాసికా స్థానముచ్యతే**
**అయోగవాహావిజ్ఞేయా ఆశ్రితస్థానభాగినః (16-18.23)**

హకారము కంఠ్యము, వర్గపంచమాక్షరములతోను, యరలవలతోను కలిసినది ఉరస్యమగును. అ హ లు కంఠ్యములు. ఇ చు య శ లు తాలవ్యములు. ఉపవర్గలు ఓష్ఠ్యములు. ఋ టు ర ష లు మూర్ధన్యములు.

లు తు ల స లు దంత్యములు. కు జిహ్వామూలము. వకారము దంతోష్ఠ్యము. ఏ ఐ లు కంఠతాలవ్యములు. ఓ ఔ లు కంఠౌష్ఠ్యములు.

**5. పాఠకగుణములు**

**మాధుర్యమక్షరవ్యక్తిః పదచ్ఛేదస్తు సుస్వరః**
**ధైర్యం లయసమర్థం చ షడేతే పాఠకా గుణాః (శ్లో.33)**

మాధుర్యము. అక్షరవ్యక్తి, పదచ్ఛేదము, సుస్వరము, ధైర్యము, తగిన లయ ఇవి పాఠకగుణాలు.

**6. పాఠకదోషములు**

గీతీ శీఘ్రీ శిరఃకమ్పీ తథా లిఖితపాఠకః
అనర్థజ్ఞోఽల్పకణ్ఠశ్చ షడేతే పాఠకాధమాః (శ్లో.32)

సాగదీయడం,స్వర, తలూపడం, చూసి చదవడం, అర్థజ్ఞానం లేకపోవడం, హీనస్వరంతో చదవడం ఇవి పాఠకదోషాలు.

**7. వర్ణోచ్చారణ విధి**

**వ్యాఘ్రీ యథా హరేత్పుత్రాన్ దంష్ట్రాభ్యాం న చ పీడయేత్**
**భీతా పతనభేదాభ్యాం తద్వద్వర్ణాన్ ప్రయోజయేత్. (శో.25)**

ఆడ పులి తన పిల్లలను నోట కరచి అవి పడకుండా, వాటికి పల్లుగీరుకోకుండా ఎలా తీసుకువెళుతుందో అలా తేల్చకుండా, గట్టిగా పట్టుకోకుండా వర్ణాలను ఉచ్చరించాలి.

**8. ఉచ్చారణదోషాలు**

**శఙ్కితం భీతిముద్ఘుష్టమ్ అవ్యక్తమనునాసికమ్**
**కాకస్వరం శిరసిగం తథా స్థానవివర్జితమ్**
**ఉపాంశుదష్టం త్వరితం నిరస్తం**
**విలమ్బితం గద్గదితం ప్రగీతమ్**
**నిష్పీడితం గ్రస్తపదాక్షరం చ**
**వదేన్న దీనం న తు సానునాస్యమ్. (శ్లో. 34,35)**

ఉచ్చరించేటప్పుడు శంకిస్తూ, భయంగా, బిగ్గరగా వినపడకుండా,

ముక్కుతో, కాకిలా, మూర్ధన్యాలుగా, స్థానభేదంతో, గొణుగుతూ, త్వరగా, నిష్ఠూరంగా, ఆలస్యంగా, బొంగురుగా, సాగదీస్తూ, పట్టిపలకడం, అక్షరాలు మింగేయడం నిరుత్సాహంగా, అనునాసికలుగా పలకకూడదు. ఇవన్నీ ఉచ్చారణదోషాలు.

## ప్రాతిశాఖ్యల పరిచయము

ప్రతివేదశాఖకు ప్రత్యేకముగ రాయబడటంచేత వీటిని ప్రాతిశాఖ్యలని అన్నారు. వేదము సంహితారూపములో ఉంది. సంహిత అంటే సంధి అని అర్థం. సంధిని విడదీస్తే కాని పద స్వరూపం తెలియదు. పదస్వరూపం తెలిస్తేకాని పద, క్రమ, ఘన, జటాది వేదాధ్యయన విధానాలు తెలియవు. తదుపరి అర్థం కూడా తెలియదు. అందువల్ల సంహితా **పదస్వరూపాలను ప్రధానంగా వివరించిన గ్రంథాలు ప్రాతిశాఖ్యలు.** సంస్కృత వ్యాకరణ జ్ఞానం భాషాజ్ఞానం లేకపోయినా వేదాధ్యయనం చెయ్యడానికి వీలుగా ప్రాతిశాఖ్యలు రచింపబడ్డాయి. వాటి వివరాల్లోకి వెళితేకాని ఆ సంగతులు మనకు పూర్తిగా తెలియవు.

ప్రాతిశాఖ్యలను వేదాంగాలలో లెక్కింపకున్నా కేవలంవేదాధ్యయనం చేసేవారికి వ్యాకరణాదులకంటే ప్రాతిశాఖ్యలే ఎక్కువ ఉపయోగపడతాయి. వేదస్వరూపరక్షణకు ప్రాతిశాఖ్యల ఉపయోగం ఎంతో ఉంది. వ్యాకరణాదులు వేదసామాన్యదృష్టితో రచింపబడినవి. ప్రాతిశాఖ్యలు ప్రతివేదశాఖనీ దృష్టిలో పెట్టుకొని రచింపబడ్డాయి. కాబట్టి ఆయా వేదశాఖలు అధ్యయనంచేసేవారికి ఉచ్చారణ, స్వర, సంధి సంబంధమగు అన్ని విషయాలు ఈ ప్రాతిశాఖ్యలలో చెప్పబడ్డాయి. అందువల్ల కేవల వేదాధ్యేతలకు వ్యాకరణాదులకంటె ఈ ప్రాతిశాఖ్యలే ఎక్కువ ఉపయోగపడతాయి.

**ప్రాతిశాఖ్య భేదాలు :**

ప్రతివేదశాఖకు వ్రాయబడటంవల్లనే ప్రాతిశాఖ్యలని అన్నారని ముందే అనుకున్నాం. అందులో ఋగ్వేదానికి పారిషదసూత్రమ్ అని శౌనకుడు

రచించిన ఋక్ప్రాతిశాఖ్య ప్రసిద్ధమైనది. శుక్లయజుర్వేదానికి కాత్యాయన విరచితమైన వాజసనేయ ప్రాతిశాఖ్య, కృష్ణయజుర్వేదానికి తిత్తిరిమహర్షి రచించిన తైత్తిరీయ ప్రాతిశాఖ్య, సామవేదానికి శాకటాయనుడు రచించిన ఋక్తంత్రప్రాతిశాఖ్య, అథర్వవేదానికి శౌనకుడు రచించిన శౌనకీయ ప్రాతిశాఖ్య ప్రసిద్ధములయినవి.

**ప్రాతిశాఖ్యలలో ప్రతిపాదించిన విషయాలు :**

సాధారణంగా ప్రాతిశాఖ్యలలో 1. స్వరవ్యంజన విచారం, 2. ఉచ్చారణ విధి, 3. సంధివిధానం, 4. అక్షరపరివర్తనం అనే నాలుగు అంశాలు చర్చింపబడ్డాయి.

**1. స్వరవ్యంజనవిచారము :** వాజసనేయ ప్రాతిశాఖ్యలో సంఖ్యానిర్దేశ పురస్సరంగా వర్ణవివేచన చేయబడింది. ఇందులో 65 వర్ణాలు చెప్పారు. అ ఇ ఉ ఋ ఌ అనేవి హ్రస్వదీర్ఘభేదములచే 15, ఏ ఓ ఐ ఔ అనేవి దీర్ఘప్లుత భేదముచే 8, క నుండి మ వరకు గల స్పర్శలు 25, అంతస్థలు య ర ల వ – అంతస్థలు 4, శ ష స హ – ఊష్మములు 4, జిహ్వామూలీయ, ఉపధ్మానీయ, అనుస్వార, విసర్గములు అయోగవాహములు 4, హుం– నాసిక్యము, కు ఖు గు ఘు అనే యమములు 4 కలిసి వర్ణాలు 65. పాణినీయ శిక్షలో చెప్పిన దుస్స్పృష్టము ఇక్కడ చెప్పబడలేదు. తైత్తిరీయ ప్రాతిశాఖ్యలో 59 వర్ణాలే చెప్పబడ్డాయి. ఈవిధంగా ఆయా వేదశాఖలను బట్టి వర్ణవ్యవస్థ చేయబడింది.

**2. సంధి :** వ్యాకరణంలో సంధి విపులంగా చర్చింపబడింది. కొన్ని వ్యాకరణంలో లేని అంశాలు ఇందులో చెప్పబడ్డాయి.

ఉదాహరణకి –

1. సీసం చ మే త్రపుశ్చ మే అనే చోట, సిథుశ్చరన్తమ్ అనేచోట శకారం వినిపిస్తోంది. ఇది ఏ వ్యాకరణంచేత విధింపబడలేదు. కాని తైత్తిరీయ ప్రాతిశాఖ్య 'త్రపు మిథూ పూర్వ శ్శకార శ్చపర' (తై.ప్రా. 5.4.) అని

సూత్రీకరించింది. చకారాది పదం పరంగా ఉన్నపుడు పూర్వపదాలైన త్రపు మిథు పదాలకు శకారాగమం వస్తుందని దీనర్థం.

2. ఇదేవిధంగా 'ఉభే సుశ్చన్ద్ర సర్పిష సువ్చన్ద్ర దస్మ విశ్పతే' అనేచోట సు శబ్దానికి చన్ద్రశబ్దంపరంగా ఉండగా 'సుపూర్వశ్చ చన్ద్రపర' అని శకారాగమం ప్రాతిశాఖ్య సూత్రికరించింది.
3. ఇదేవిధంగా 'మధ్యాన్నీచాదుచ్చా' అనేచోట దకారాగమము వినబడుతోంది. అది 'నీచాపూర్వో దకార ఉచ్చాపర' అనే ప్రాతిశాఖ్య సూత్రంవల్ల సాధింపబడుతోంది.
4. వర్ణాత్కారః అని రాదిఫః అని వర్ణనిర్దేశం చేసేటప్పుడు కార ఇఫ ప్రత్యయాలను వ్యాకరణం చెప్పింది. వీనివల్ల అచ్చులమీద అకార ఇకార మొదలైనవి సిద్ధించాయి. కాని హల్లు విషయంలో క్ కార గ్ కార అనే అవుతుంది. కకార, గకార అని సిద్ధించదు. దీన్ని గుర్తించిన ప్రాతిశాఖ్య 'వర్ణ కారోత్తరో వర్ణాఖ్యా, అకారవ్యవేతో వ్యంజనానామ్, న విసర్జనీయ జిహ్వామూలియో పద్మానీయానుస్వారానునాసికానామ్. ఏఫస్తు రస్య (తై. ప్రా. 16, 17, 18, 19,) అని సూత్రీకరించింది. దీనివల్ల పైసమస్య తీరడమేకాక విసర్గాదులపై కారప్రత్యయంకూడా నిషేదింపబడింది. ఇలా వ్యాకరణం చెప్పని కొన్ని అంశాలను ప్రాతిశాఖ్యలు చెప్పడంవల్ల వేదరక్షణలో వాటి భాగస్వామ్యం నిరూపించబడుతోంది.

వ్యాకరణం తెలియని కేవలం శబ్దంమాత్రమే తెలిసిన వేదాధ్యయన పరులకుకూడా తెలిసేటట్లు ప్రాతిశాఖ్యలు రచింపబడ్డాయి. ఉదాహరణకు – గ్నీ (తై. ప్రా. 4–36) అనే సూత్రం గ్నీ అనే చోట ప్రగ్రహాన్ని విధిస్తోంది. న ఆరోహతి' అని మొదటి సూత్రానికి ఉదాహరణ. ఇక్కడ గ్నీ అనేది ప్రగృహ్యాం కాబట్టి సంధి రాదు. 'ఇన్ద్రాగ్నీ హి బార్హస్పత్యా' అని రెండవదానికి ఉదాహరణ. ఇక్కడ హి పరంగా ఉండడంవల్ల ప్రగ్రహంరాదు. అందువల్ల ఇన్ద్రాగ్నీత్యైన్ద్ర అగ్నీ అనే పదపాఠంలో ఇతిశబ్దంతో సవర్ణదీర్ఘం వస్తుంది. వ్యాకరణం

తెలియకపోయినా ఈ విషయం బోధపడుతుంది. వాస్తవానికి వ్యాకరణం ఏంచెబుతోందంటే – 'ఈదూదేద్ద్వివచనం ప్రగృహ్యమ్ (అష్ట. 1. 1. 11) అనే సూత్రం ఈకారాంతద్వివచనం ప్రగృహ్యమవుతుందని, ప్లుతప్రగృహ్యా అచి నిత్యమ్ (అష్ట. 6.1.125) అనే సూత్రంచేత. ప్రకృతిభావం వస్తుందని. దీనిప్రకారం ఏషోగ్నీ అనే ఉదాహరణంలో అగ్నీ ఈకారాంత ద్వివచనం కాబట్టి ప్రగృహ్యమయింది. ఐన్ద్రాగ్నీ హి అనే చోట ఐన్ద్రాగ్నీ ద్వివచనం కాదు. ఎలాగంటే ఇన్ద్రాగ్నీ దేవతే అస్య అనే అర్థంలో సాస్య దేవతా (అష్ట. 5.2.24) అని అణ్ ప్రత్యయం రాగా ఆది వృద్ధికల్గి ఐన్ద్రాగ్న శబ్దంకాగా దానిమీద స్త్రీలింగంలో టిడ్ఢాణఞ్ (అష్ట. 4.1.15) అని జీప్ ప్రత్యయం చెయ్యగా ఐన్ద్రాగ్నీ అని అవుతుంది. అందువల్ల ఇక్కడ దివ్వచనాంతంకాదు కాబట్టి ప్రగృహ్యత్వం కలగదు. అయితే సంస్కృత వ్యాకరణం తెలియనిదే ఈ రెండిటికీ తేడాను గుర్తించలేరు. అలాంటివారి ఉచ్చారణలో దోషంరాకుండా ఉండేవిధంగా ప్రాతిశాఖ్యలు రచింపబడ్డాయి.

**3. అక్షర పరివర్తనం :** ఋక్ ప్రాతిశాఖ్యను అనుసరించి చూస్తే కొన్నిచోట్ల అక్షరాల మార్పు ఎలాజరుగుతుందో తెలుస్తుంది.

**'ద్వయోశ్చాస్య స్వరయోర్మధ్యమేత్య సంపద్యతే స డకారో లకారః**
**ళ్హకారతామేతి స ఏవ చాస్య ఢకార స్సన్నూష్మణా సంప్రయుక్తః (1--11)**

అని డకారానికి స్థానవిశేషాన్ని ప్రతిపాదించారు. డకారానికి జిహ్వామూలము, తాలువు స్థానంగా చెప్పబడింది. అదే డకారం రెండచ్చులమధ్య ఉన్నట్లయితే లకారభావాన్ని పొందుతుంది.

ఉదా: 'ఇలాం దేవీమ్' అనేచోట డకారం రెండచ్చుల మధ్యన ఉన్నందువల్ల లకారంగా మారింది. అదే డకారం హకారంతో కలిస్తే ఢకారంగామారి, మళ్లీ ఆ ఢకారం ళ్హకారంగా మారుతుంది. ఉదా: 'మరుద్భిరుగ్ర పృతనా సు సాళ్హా'. ఇక్కడ హకారంతో కూడిన డకారం ముందు ఢకారంగా, తరువాత ళ్హకారంగా మారింది. స్వరమధ్యమని

చెప్పడంవల్ల ‘వనస్తతే వీడ్వంగ’ అనే ఉంటుంది. అపగ్రహంలో మాత్రం ‘వీడు అంగ’ అన్నపుడు రెండచ్చులమధ్య ఉన్నదికాబట్టి లకారంగామారి ‘వీలు అంగ’ అనే ఉంటుంది. ‘మీఢ్వస్తోకాయ తనయాయ’ అనే చోట డకారం ఢకారంగా మారుతుంది. కాని ళ్హకారంమాత్రం రాదు.

ఇలాంటి విశేషాలు ప్రాతిశాఖ్యలద్వారా మాత్రమే తెలిసికోగలం. వ్యాకరణంద్వారా ఇవి తెలియవు.

ప్రాచీనకాలంలో చిన్నతనంలోనే వేదాధ్యయనం చేసేవారు. బాల్యంలో ఉన్న పిల్లలకు వ్యాకరణం తెలియదనే అభిప్రాయంతో వేదాధ్యయనంలో ఏమాత్రం దోషంరాకూడదనే ఉద్దేశంతో శిక్షా ప్రాతిశాఖ్యలను సంస్కృతం తెలియనివారికికూడా ఇవి తెలిసేటట్టుగా రచించారంటే వారి దూరదృష్టి, సమాజంపట్ల వారికున్న అనుగ్రహం ఎంతటివో అర్థంచేసుకోవాలి. వేదాంగంగా ప్రాతిశాఖ్యను పేర్కొనకున్నా అదికూడా శిక్షలో అంతర్భాగమని గ్రహించాలి. శిక్షా ప్రాతిశాఖ్యలు, వ్యాకరణం, నిరుక్తం ఈ నాలుగు సంస్కృతభాషాధ్యయనానికి మిక్కిలి ఉపకారకాలు. ఆధునిక భాషా శాస్త్రానికి సంబంధించిన ఎన్నో అంశాలు ఈ గ్రంథాలలో చెప్పబడ్డాయి.

# వేదజ్గాని శిక్షాకల్పౌ

**- దోర్భల ప్రభాకర శర్మ**
ప్రిన్సిపాల్ (రి.), ఒరియంటల్ సంస్కృత కళాశాల,
కొవ్వూరు, ప॥గోదావరి (జి), ఆంధ్రప్రదేశ్

**ఛన్దఃపాదగమాః నిరుక్త విషయశ్రోత్రాభిరామశ్రియః**
**శిక్షాఘ్రాణసుసౌరభాః ప్రవిసరత్కల్పాగ్రహస్తోజ్జ్వలాః**
**శ్రేయో వ్యాకరణాననాః ప్రవిలసత్సజ్జ్యోతిషావేక్షణాః**
**పాన్త్వే తాః శ్రుతయః శ్రుతాః అవహితాః సంరక్షితాః ధేనవః**

యథా సంరక్షితాః ధేనవః అస్మాన్ సర్వాత్మనా రక్షన్తి, తథా శ్రుతయః అస్మాన్ రక్షన్తి. శ్రుతిధేనూనాం పాదాః ఛన్దాంసి, నిరుక్తం శ్రవణం, వ్యాకరణం ముఖం, జ్యౌతిషం నేత్రం, శిక్షా ఘ్రాణం, కల్పః హస్తః ఇతి ప్రసిద్ధిరభవత్. పాణినీయ శిక్షాయామేత దేవముక్తమ్ – ఛన్దః పాదౌ తు వేదస్య హస్తౌ కల్పోఽథ పఠ్యతే, జ్యౌతిషామయనంచక్షు ర్నిరుక్తః శ్రోత్రముచ్యతే, శిక్షాఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్ – తస్మాత్ – సాఙ్గమధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే. ఇతి.

కిమపి ప్రయోజనమనపేక్ష్యైవ ధర్మజ్ఞానం షడఙ్గ వేదజ్ఞానం చ ప్రాప్తవ్యమ్. పస్పశాహ్నికే వ్యాకరణ సూత్రమహాభిష్యే మహర్షిణా పతఞ్జలినాఽప్యేవముక్తమ్.

**"బ్రాహ్మణేన నిష్కారణో ధర్మో షడఙ్గో వేదో అధ్యేయో జ్ఞేయశ్చ" ఇతి.**
**తత్ర శిక్ష శ్రుతిధేనోః ప్రాణస్థానీయా యథా ఘ్రాణేనా గన్ధం జిఘ్రామః"**

తథా శ్వాసమపి స్వీ కుర్మః – ఘ్రాణస్య – కార్యద్వయమేతేన సిద్ధ్యతి – శిక్షా శాస్త్రస్యాపి సముద్దేశద్వయమస్తి. ఉచ్చారణం సంస్కారశ్చ – అర్థాత్ – వేదస్వాధ్యయనే స్పష్టాక్షరతా – స్పష్ట సంస్కారశ్చ ప్రాధాన్యం భజేతే ఇత్యర్థః

**తైత్తిరీయోపనిషది శిక్షాయాః స్వరూపమేవం వర్ణితమ్ –**

**"శీక్షాం వ్యాఖ్యా స్యామః వర్ణః, స్వరః, మాత్రా, బలం, సామ సన్తానః"**

ఇతి. తత్ర వర్ణాః త్రిషష్టిః. అకారాదయః. స్వారాః త్రయః ఉదాత్తానుదాత్తస్వరితాః. మాత్రాః తిస్రః హ్రస్వదీర్ఘప్లుతాః బలే ద్వే స్థానం ప్రయత్నశ్చ – సామాని సప్త షడ్జ ఋషభగాన్ధార మధ్యమ పఞ్చమ దైవత నిషాదాః సన్తానాః వికర్షణానుకర్షణ ప్రకర్షణాదయంః. ఏతేషాం శిక్షాఙ్గానాం సమ్యగవబోధనమేవ శిక్షాశాస్త్రస్య ప్రయోజనమ్.

శిక్షాశాస్త్రాణి బహువిధాని సన్తి. యాజ్ఞవల్క్య శిక్షా, వాశిష్ఠశిక్షా, కాత్యాయనశిక్షా, పారాశరశిక్షాఽఽదీని వేద భేదేన శిక్షా భేదాః సన్తి. విశేషేణ పాణినీయ శిక్షా ప్రాథమ్యం భజతే.

ఏవం కల్పశాస్త్రం శ్రుతిధేనోః హస్త నాస్థనీయమ్. యథా హస్తః సర్వక్రియాణామ్ అగ్రే భవతి, తథా కల్పశాస్త్రమపి శ్రుత్యా విహితానాం కర్మణాం – సర్వేషాం సాధకం భవతి.

జ్ఞానం సర్వదాఽపి సత్కర్మార్థమేవ. వేదానామర్థః ధర్మః, ధర్మశ్చ దేవతోద్దేశేన ద్రవ్యతాగః సమాజస్య సదుపకారః సేవా చ తత్ర తేషాం కర్మణామ్ ఆచరణే కాఽపి పద్ధతిః అపేక్షితా తాం పద్ధతిం కల్పశాస్త్రం ప్రబోధయతి.

కల్పః ఇత్యుక్తే కల్పవృక్ష ఇతి చ అర్థః. యథా కల్ప వృక్షః మనోఽభీష్టమఖిలం సద్యః సంపాదయతి, తథా కల్పశాస్త్రమపి కర్మణాం నిర్వర్తన ద్వారా సర్వేషామభీష్టాని పూరయతి.

కల్పః ఇత్యుక్తే కాల విశేష ఇత్యపి అర్థః. యధాకాలః సర్వేషాం కార్యాణాం సాధనే ప్రముఖః తథా కల్పశాస్త్రమపి కార్యాణాం సాధనే ప్రముఖం భవతి.

మానవజీవనం సంస్కార పూర్ణం భవతి భారతే. తేషాం సంస్కారాణాం రచనం కల్పశాస్త్రే సమ్యగ భవత్.

కర్మాణి మానవస్య సంస్కారం జనయన్తి. తానిచ శ్రౌతాని స్మార్తాని ఇతి ద్వివిధాని. శ్రౌతానాం స్మార్తానాం చ క్రియాణాం ప్రమాణభూతాః శ్రుతయః

స్మృతయశ్చ. శ్రౌతకర్మాని శ్రుతిప్రోక్తాని స్మార్తకర్మాణి స్మృతిప్రోక్తాని.

అగ్నిత్రయాధానం అగ్నిహోత్రమ్ దర్శపూర్ణమాసౌ నానా విధాః సోమాదియాగాః శ్రౌతకర్మాణి గర్భాధానం సీమన్తోన్నయనం – జాతకర్మ నామకరణమ్ ఉపనయచం వివాహః అగ్న్యాధానమ్ ఇత్యాదీని స్మార్తకర్మాణి.

ఏతేషాముపయోగితయా సమాజనియమాః ఏవ ధర్మాః. (వర్ణాశ్రమోచితా నియమాః).

కల్పసూత్రరూపం కల్పశాస్త్రం శ్రౌతకర్మాణి – స్మార్తకర్మాణి – ధర్మనియమాంశ్చ నిరూపయతి. లతః కల్పసూత్రం శ్రౌతసూత్రమితి, గృహ్య సూత్రమితి, దర్మసూత్రమితి చ త్రిధా విభక్తం భవతి.

యజ్ఞోపయోగి కుండనిర్మాణాజ్ఞ భూతం శుల్బసూత్రమపి – శ్రౌత సూత్రాన్తర్గతమేవ.

అశ్వలాయన సూత్రమ్ ఆపస్తమ్బసూత్రమ్ శాఙ్ఖయనసూత్రమ్ ఇత్యాదీని నైకాని శ్రౌతగృహ్య ధర్మసూత్రాణి సన్తి.

పూర్వకాలే జనానాం కర్మసు మహతీ నిష్ఠా శ్రద్ధాచ ఆస్తామ్. అతః పదే పదే సంశయ నివారణార్థం జిజ్ఞాసా సమాధానార్థమపి ఏతేగ్రణ్థాః ప్రసృతాః ఏవం చ కర్మ శ్రద్ధావతాం జనానాం కల్పశాస్త్రం మహదుపకరోతి.

అనేన భారతీయాః బహోః కాలాత్ పూర్వమేవ సుసంస్కార సమ్పన్నాః సహజీవనకారిణః ఇతి – జ్ఞాయతే.

ఆధునికకాలేఽపి ఏతదన్తరే ఆన్ధ్రప్రదేశే భద్రాచల క్షేత్రే అతిరాత్ర యాగస్య విశేష ప్రస్తావః జాతః ఏవ మేవ పూర్వకావికానాం యాగానాం పునః ప్రాచుర్యం సమ్పాదనీయమ్.

**తెలుగు అనువాదం :**

## వేదాంగములైన శిక్షా కల్పములు

మనచేత రక్షింపబడిన గోవులు ఏవిధంగా మనల్ని రక్షిస్తాయో అలాగే మనచేత రచింపబడిన శృతులు (వేదాలు) మనల్ని రక్షిస్తాయి. 'శృతి'ధేనువునకు

చంధస్సు-పాదములు. నిరుక్తము-శ్రవణము. వ్యాకరణము-ముఖము. జ్యోతిషము-కన్ను. శిక్ష-ముక్కు, కల్పము-చేతులు - అని లోక ప్రసిద్ధి.

పాణినీయ శిక్షాగ్రంధములో కూడా ఈవిధంగానే చెప్పబడినది.

**ఛన్దఃపాదగమాః నిరుక్త విషయశ్రోత్రాభిరామశ్రియః**
**శిక్షాఘ్రాణసుసౌరభాః ప్రవిసరత్కల్పాగ్రహస్తోజ్జ్వలాః**
**శ్రేయో వ్యాకరణాననాః ప్రవిలసత్సజ్జ్యోతిషావేక్షణాః**
**పాన్త్వే తాః శ్రుతయః శ్రుతాః అవహితాః సంరక్షితాః ధేనవః**

అందాలతో కూడిన వేదాన్ని అధ్యయనం చేస్తే బ్రహ్మలోకంలో ప్రశంసించబడతారని చెప్పబడింది.

ఏ ప్రయోజనం అపేక్షించకుండానే వేదాధ్యయనం చేయాలి. పస్పశక్యహ్నికం అనే మహావాక్యంలో పతంజలి మహర్షి ఈవిధంగా చెప్పారు:

ముక్కు చేత సుంగంధాన్ని వాసన చూస్తాము. అలాగే ముక్కుద్వారా ఉచ్ఛ్వాసనిశ్వాసల పనివలనే శిక్షాశాస్త్రం ద్వారా రెండుపనులు జరుగుతాయి. అక్షరం యొక్క ఉచ్చారణ, సంస్కారం ఈ శిక్షాశాస్త్రం ద్వారా జరుగుతుంది. రెండవది ఉచ్చారణ శక్తిని కూడా ఈ శిక్షా శాస్త్రం యిస్తుంది.

**"బ్రాహ్మణేన నిష్కారణో ధర్మో షడఙ్గో వేదో అధ్యేయో జ్ఞేయశ్చ" ఇతి.**

**తత్ర శిక్ష శ్రుతిధేనోః ప్రాణస్థానీయా యథా ఘ్రాణేనా గన్ధం జిఘ్రామః"**

**తైత్తరీయంలో చెప్పబడిన శిక్షా స్వరూపము.**

**"శీక్షాం వ్యాఖ్యా స్యామః వర్ణః, స్వరః, మాత్రా, బలం, సామ సన్తానః"**

శిక్షా శాస్త్రంలో వుండే విషయాలు: వర్ణము, స్వరము, మాత్ర, బలము, సామము, మరియు సంతానము.

అకారము మొదలు 63 **వర్ణములు** వున్నవి.

**స్వరములు** మూడు - ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము.

**మాత్రలు** మూడు - ఏక మాత్రా కాలము, ద్విమాత్రా కాలము, త్రిమాత్రా కాలము. వర్ణములు ఉచ్చరించే కాలమే ఈ మాత్రా కాలము.

**బలము** - బలములు రెండు - స్థాన బలము, ప్రయత్న బలము.

**సామములు** – ఇవి షడ్‌జ్జాతులు. వృషభ, గాంధార, మధ్యమ, పంచమ దైవత, నిషాద, సంతానా అనునవి.

**సంతానములు** మూడు – వికర్షణము, అనుకర్షణము, ప్రకర్షణము. (అనగా అనుసరించి పలకడం, లాగి పలకడం, ఊది పలకడం)

**శిక్షా శాస్త్రము బహువిధములు**

యజ్ఞ్యావల్క శిక్షా, వాశిష్ట శిక్షా, కాత్యాయన శిక్షా, పరాశరా శిక్షా, వేదభేదము వలన శిక్షా భేదములు వున్నవి. విశేషంగా పాణినీ శిక్షా ప్రధానమని చెప్పబడింది.

కల్పశాస్త్రము శృతి ధేనువునకు చేతులు వంటివి. చేతులతో అన్ని పనులు చేసుకుంటూవున్నట్టుగానే, కల్ప శాస్త్రప్రకారం వేదకర్మలు అన్నీ అంతటా ఆచరించ వీలుపడుతుంది.

ఏ జ్ఞానమైన కర్మకోసమే. జ్ఞానము సత్య స్వరూపము కలది. కల్ప శాస్త్రము కర్మల యొక్క విధానాన్ని తెలియజేస్తుంది. యాగమంటే దేవతల నుద్ధేశించి ద్రవ్యాన్ని సమర్పించడం. కల్ప శాస్త్రము ఈ విధానాన్ని మనకి చెబుతుంది.

కల్పము అనగా వృక్షము. వృక్షము అందరి కోరికలను తీర్చేది పూర్తిచేసిది అయి వున్నది. కల్ప శాస్త్రము కూడా మనకు కర్మాచరణకు సహాయపడుతుంది కనుక ఇది కల్ప వృక్షము వంటిదే.

కల్పము అనగా కాలము కూడాను. కాలము అన్ని కర్మలను చేయడానికి సహాయపడినట్లుగానే, కల్ప శాస్త్రముకూడా అన్ని కర్మలను ఆచరించడానికి సహకరిస్తుంది.

భారతదేశంలో మానవజీవితం సంస్కారయుక్తంగా వుంటుంది. కల్ప శాస్త్రం వలన, సత్కర్మలు ఆచరించడం వలన సంస్కారయుక్తంగా జీవించడం సాధ్యం అవుతుంది. కర్మలు మానవునికి ఉత్తమ సంస్కారాలు కలగజేస్తాయి. ఇవి రెండు విధములు – 1. శ్రౌత కర్మలు 2. స్మార్త కర్మలు.

అగ్నిత్రయాధానం అగ్నిహోత్రమ్ దర్శపూర్ణమాసౌ నానా విధాః సోమాదియాగాః శ్రౌతకర్మాణి. గర్భాధానం సీమన్తోన్నయనం - జాతకర్మ నామకరణమ్ ఉపనయచం వివాహః అగ్న్యాధానమ్ ఇత్యాదీని స్మార్తకర్మాణి.

ఆరాధన చేయడం అగ్నిహోత్ర కార్యము. ఇది శ్రౌతములో వున్నది.

ధర్మనియమాలనుకూడా ఈ కల్ప శాస్త్రము నియమింప జేస్తుంది.

యజ్ఞకుండాలను, హోమ కుండాలను, వేదికలను, వ్యూహాలను, యాగశాలలను, మండపములను నిర్మించడానికి కొలతలను, ఆ పద్ధతులను తెలియజేసివి శుల్బ సూత్రములు ఇవి కల్పములో భాగమే. ఇవి కూడా శ్రౌతములో భాగంగా కనిపిస్తాయి. వీటిని శ్రౌత గృహ్య సూత్రములు అని చెప్పుదురు.

అశ్వలాయన సూత్రమ్ ఆపస్తమ్బసూత్రమ్ శాఙ్ఖయనసూత్రమ్ ఇవి శ్రౌతగృహ్య సూత్రములు అని చెప్పబడినవి.

పూర్వకాలములో మనుష్యులు నిష్ట కల్గివుండి సత్కర్మలు చేసి శ్రద్ధ కలిగి బుద్ధిమంతులై వుండేవారు. అప్పుడప్పుడు మానవులకు సందేహాలు కల్గితే వాటి నివారణకై, విషయములు తెలుసుకోవడానికై కల్పసూత్రములు చదువుకుని సందేహ నివృత్తి కల్గినవారై కల్పసూత్రములను తెలుసుకుని కర్మాచరణం చేసేవారు. అందుకు కర్మాచరణములు ఉపయోగపడేవి.

ఈ మధ్యకాలంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున భద్రాచలక్షేత్రమున అతిరాత్ర యాగము అనే విశేష శ్రౌత ప్రక్రియ నిర్వహించబడినది. ఇటువంటి యాగములను ఏర్పాటుచేయడం వలన సంస్కారములు కల్గి మానవులు దైవ సంపత్తితో సుసంపన్నులై సామరస్యంతో జీవించడానికి ప్రోత్సాహం కలుగుతుంది. ఇటువంటి యాగం నిర్వహించుట అవసరమని తెలుసుకొనవలెను.

# శబ్దబ్రహ్మ ప్రతిపాదనే శిక్షాదీనాముపయోగః

## (శబ్దబ్రహ్మను ప్రతిపాదించుటలో శిక్షాదుల ఉపయోగము)

***Prof. Sripada Subrahmanyam***
Director
Andhra Pradesh Government Oriental
Manuscripts Library & Research Institute, Hyderabad-7

*"శిక్షా వ్యాకరణం ఛందః నిరుక్తం జ్యోతిషం తథా।*
*కల్పశ్చేతి షడంగాని వేదస్యాహుర్మనీషిణః"* అని

శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము ఈ ఆరు వేదాంగములుగా చెప్పబడినవి. వేదాంగములలో మొదటిగా చెప్పబడటంచేత శిక్షయనే వేదాంగం యొక్క ప్రాధాన్యం తెలుస్తోంది. అంతేకాక శిక్ష తరువాత వెనువెంటనే వ్యాకరణాన్ని చెప్పడం చేతకూడా ఈ రెంటియొక్క సాన్నిహిత్యం తెలుస్తోంది. వేదపురుషునికి ఈ ఆరు అవయవాలు ఏయే పురుషావయవాలతో పోల్చవచ్చునో కూడా పాణినీయశిక్షలో చెప్పబడింది.

*"ఛందః పాదౌ తు వేదస్య హస్తౌ కల్పోఽథ పఠ్యతే।*
*జ్యోతిషామయనం చక్షుః నిరుక్తం శ్రోత్రముచ్యతే॥*
*శిక్షా ఘ్రాణం తు వేదస్య ముఖం వ్యాకరణం స్మృతమ్।*
*తస్మాత్ సాంగమధీత్యైవ బ్రహ్మలోకే మహీయతే॥"* –

పాణినీయ శిక్షా – 41,42

వేదపురుషునికి ఛందస్సు పాదములు, కల్పసూత్రము చేతులు, జ్యోతిషము కన్ను, నిరుక్తము చెవి, శిక్ష ముక్కు, ముఖము వ్యాకరణము. ఈ ఆరు అంగాలతో కూడినట్టి వేదాన్ని అధ్యయనం చేసినవాడే బ్రహ్మలోకమందు

వృద్ధిని పొందుచున్నాడని అర్థము. ఉచ్ఛ్వాసనిశ్శ్వాసలకు కారణభూతమైన ప్రాణవాయువును శరీరంలో ప్రసరింపచేసేదే ముక్కు. దీనినిబట్టి ముక్కు మానవుని అవయవాల్లో ఎంత ప్రధానమైనదో తెలుస్తుంది. ముక్కుతో మనం పీల్చిన ప్రాణవాయువే వర్ణోత్పత్తికి కారణభూతమైన ఆయా కంఠతాల్వాది అవయవాల్లో చేరి అక్షరాలు నోట్లోంచి బయటకు రావడానికి దోహదపడుతోంది. అక్షరాల గురించి సమగ్రమైన చర్చ చేసేదే శిక్షాశాస్త్రం. కాబట్టి శిక్షాశాస్త్రాన్ని ముక్కుతో పోల్చడం ఎంతైనా ఉచితంగా ఉంది.

"శిక్ష విద్యోపాదానే" అనే ధాతువునుంచి శిక్షా అనే పదం ఉద్భవించింది. విద్యోపాదానమనగా విద్యను గ్రహించుట అని అర్థం. గురుముఖతః శిష్యులు విద్యను గ్రహించడం అని అర్థం. "శిక్ష్యంతే వేదనీయత్వేన ఉపదిశ్యంతే స్వరవర్ణాదయో యత్రాసౌ శిక్షా" అని తైత్తిరీయభాష్యంలో చెప్పబడింది. స్వరములు, వర్ణములు మొ॥లనవి ఎచ్చట తెలుసుకొనదగినవిగా శిక్షింపబడుచున్నవో అనగా ఉపదేశించబడుచున్నవో అదియే శిక్షాశాస్త్రమని అర్థం. వేదములో ఉచ్చరింపబడే స్వరముల స్వరూపస్వభావాలు ఎలా ఉంటాయో, ఆయా స్వరాల ఉచ్చారణ విధానం ఎలా ఉంటుందో, ఆయా అక్షరాలను ఉచ్చరించటానికి ఏయే స్థాన ప్రయత్నాలు అవసరం అవుతాయో, అపస్వరాలతో వేదాన్ని ఉచ్చరిస్తే ఎలాంటి అనర్థాలు సంభవిస్తాయో, సుస్వరంతో వేదాలను పఠిస్తే ఎలాంటి ఐహికాముష్మిక ఫలాలు సిద్ధిస్తాయో మొ॥లగు విషయాలను వివరించి చెప్పేదే శిక్షాశాస్త్రం. ప్రాతిశాఖ్యలలోను, వ్యాకరణ శాస్త్రంలోనూ కూడా ఇటువంటి విషయాలను కొన్నింటిని విచారించినా, సమగ్రవిచారము మాత్రము శిక్షా గ్రంథాలలోనే కనబడుతుంది.

శిక్షకు, వ్యాకరణానికి చాలా దగ్గర సంబంధం ఉందనే విషయం సుస్పష్టం. రెండూ శబ్దబ్రహ్మను ప్రతిపాదించేవే. అక్షరాదిరూపమే శబ్దమంటే. వర్ణసమామ్నాయమంటే అఇఉణ్, ఋఌక్ మొదలుగా గల పద్నాలుగు మాహేశ్వర సూత్రాలే. పదసాధుత్వాన్ని నిరూపించేది వ్యాకరణశాస్త్రము.

మరి అలాంటప్పుడు వర్ణాలకు సాధుత్వం ప్రతిపాదింపబడనందున వ్యాకరణశాస్త్రమందు అక్షరసమామ్నాయాన్ని ఎందుకు ఉపదేశించాలి? అన్న ప్రశ్నకు మహాభాష్యం ద్వితీయాహ్నికంలో పతంజలి మహర్షి ఈవిధంగా సమాధానం చెప్పారు.

*"వర్ణజ్ఞానం వాగ్విషయో యత్ర చ బ్రహ్మ వర్తతే।*
*తదర్థమిష్టబుద్ధ్యర్థం లఘ్వర్థం చోపదిశ్యతే॥"*

వర్ణజ్ఞానం = "వర్ణాః జ్ఞాయన్తే యేన శాస్త్రేణ తత్ వర్ణజ్ఞానం" అని వ్యుత్పత్తి. వర్ణములు తెలుసుకొనదగిన శాస్త్రము.

వాగ్విషయః = "విసీయతే = ఆబధ్యతే = పరిజ్ఞాయతే యేన తత్ శాస్త్రం విషయః, వాచః విషయః వాగ్విషయః" అని వ్యుత్పత్తి. శాస్త్రముచేత వాగ్రూపమైన అక్షరము తెలియబడుతుంది.

యత్ర చ బ్రహ్మ వర్తతే = బ్రహ్మశబ్దానికి వేదమని అర్థం. ఆ వేదం పదమందు ఉంటుంది. అటువంటి పదానికి విషయం శాస్త్రము. (విషయ శబ్దానికి వ్యుత్పత్తి పూర్వం వలెనే చెప్పవలెను.) లౌకిక, వైదిక శబ్దాలకు విషయము శాస్త్రమని అర్థం.

తదర్థం = అట్టి శాస్త్ర ప్రవృత్తి కొరకు

ఇష్టసిద్ధ్యర్థం = కలాది దోషములు లేని వర్ణముల జ్ఞానము కలుగుట కొరకు

లఘ్వర్థం = లాఘవము అనగా అనుబంధములను (ఇత్సంజ్ఞక వర్ణములు) చేయుట కొరకు

అక్షర సమామ్నాయము వ్యాకరణ శాస్త్రములో ఉపదేశింపబడుచున్నదని అర్థం.

**మహాభాష్యం :** "సోऽయమక్షర సమామ్నాయః వాక్ సమామ్నాయః పుష్పితః ఫలితః చంద్రతారకవత్ ప్రతిమండితో వేదితవ్యో బ్రహ్మరాశిః। సర్వవేదపుణ్యఫలావాప్తిశ్చాస్య జ్ఞానే భవతి। మాతాపితరౌ చాస్య స్వర్గేలోకే మహీయేతే"।। ఈ అక్షరసమామ్నాయమే వాక్ సమామ్నాయము. ఈ వర్ణముల చేతనే వాగ్వ్యవహారమని అర్థం. ఈ అక్షరసమామ్నాయము దృష్టమగు అభ్యుదయ ఫలము, అదృష్టమగు నిశ్శ్రేయసఫలము (మోక్షము) రెంటినీ ఇచ్చుచూ చంద్రతారకములవలె అనాదియై, నిత్యమై అలంకరింపబడిన బ్రహ్మరాశిగా తెలుసుకొనదగినది. అట్టి జ్ఞానముచేత సమస్త వేదములను అధ్యయనం చేసిన పుణ్యం లభిస్తుంది. అట్టి జ్ఞానవంతుడైన వాని తల్లిదండ్రులు స్వర్గలోకమందు గౌరవింపబడెదరు. అని ఆ భాష్యమునకు అర్థము. అక్షరసమామ్నాయాన్ని బ్రహ్మరాశిగా మహాభాష్యకారులు చెప్పడంచేత బ్రహ్మతత్త్వమే శబ్దరూపముగా భాసించుచున్నదని స్పష్టముగా చెప్పబడినది.

పరా, పశ్యంతీ, మధ్యమా, వైఖరీ అని వాక్కు నాలుగు విదాలుగా నిరూపింపబడింది. ఖండ ప్రళయమందు కర్మఫలము ననుభవించిన ప్రాణికోటి మరియు అవిద్యారూపమైన మాయ పరమేశ్వరునియందు లీనమవుతాయి. ప్రళయానంతరము కాలవశమున అపరిపక్వములైన ప్రాణుల కర్మలు పరిపక్వములై ఫలోన్ముఖములు అవుతాయి. (అప్పుడు పరమేశ్వరుని సృష్టి ఆరంభమే మాయాపురుషుల ప్రాదుర్భావము). పిమ్మట పరమేశ్వరునికి సృష్టి చేయాలనే ఇచ్ఛ (కోరిక) కలుగుతుంది. విషయాలకు, ఇంద్రియాలకు సంబంధము కలిగితే జీవుని ఉపాధిభూతమగు అంతఃకరణంలో అనేక వృత్తులు కలిగేవిధంగానే ప్రాణుల కర్మలు ఫలోన్ముఖములైనప్పుడు పరమేశ్వరుని ఉపాధిభూతమగు మాయలో అనేకవిధాలైన వృత్తులు పుట్టుచున్నవి. వాటిలో మొదటి వృత్తియే సిసృక్ష. "స్రష్టుమిచ్ఛా సిసృక్షా'. సృష్టించాలనే కోరికయే సిసృక్షయనగా. ఆదియే మాయావృత్తియనగా.

ఈ మాయావృత్తి నుంచి అవ్యక్తము, సత్త్వరజస్తమోగుణాత్మకమూ అయిన బిందు నామక పదార్థం పుడుతుంది. దీనికే శక్తితత్త్వమని పేరు.

ఈ బిందువులో చిదంశము, అచిదంశము, చిదచిదంశము అనే మూడు అంశాలు ఉంటాయి.

అచిదంశము - అజ్ఞాన రూపము - బీజము

చిదచిదంశము - నాదము

చిదంశము - శుద్ధచిన్మాత్ర - బ్రహ్మరూపము- బిందువు.

పైన పేర్కొన్న త్రిగుణాత్మకమైన బిందువునుండి నాదము మాత్రము పుడుతుంది. దీనికే శబ్దబ్రహ్మ లేదా పరావాక్కుయని పేరు. ఆ నాదం జ్ఞానప్రధానము, చేతన మిశ్రితము, సృష్టికి ఉపయోగపడే అవస్థావిశేషాలతో కూడుకొన్నది. ఈ నాదమే సర్వజగత్తుకు ఉపాదాన కారణము (సమవాయి కారణము).

ఈ త్రిగుణాత్మక బిందువు నుండి ఉద్భవించిన శబ్దబ్రహ్మయనెడు నాదం అంతటా వ్యాపించి యున్నా ప్రాణుల మూలాధారమందున్న సంస్కారవంతమైన వాయువు యొక్క చలనము వల్లనే ఆ నాదం అభివ్యక్తమవుతుంది. గుహ్యస్థానమునుండి రెండు అంగుళాల ఊర్ధ్వభాగము, రెండు అంగుళాల అధోభాగము మధ్యగల ఏకాంగుళ పరిమిత ప్రదేశానికి మూలాధారమని పేరు. దీనికే దేహమధ్యయని నామాంతరము. మూలాధారము ప్రాణవాయువుకు ఉత్పత్తిస్థానం. కుండలినీ రూపమగు బ్రహ్మశక్తి మూలాధారమందు ఉన్నది.

1) తనకు తెలిసిన విషయాన్ని ఇతరులకు చెప్పాలనే కోరికతో వక్త ప్రయత్నం చేస్తాడు. అట్టి ప్రయత్నంతో కూడుకొన్న ప్రాణవాయువుచేత అభివ్యక్తమైనదీ, స్పందశూన్యమూ, బిందు రూపిణీ అయిన శబ్ద బ్రహ్మమే పరావాక్కు. ఇట్టి శబ్ద బ్రహ్మయొక్క ప్రథమ వివర్తమే శబ్దరాశి, అదియే వేదరాశి. ఈ సమస్త ప్రపంచం కూడా ఆ శబ్దబ్రహ్మయొక్క వివర్తమే.

*“అనాదినిధనం బ్రహ్మ శబ్దతత్త్వం యదక్షరమ్।*
*వివర్తతేఽర్థభావేన ప్రక్రియా జగతో యతః॥”* -

ఆద్యంతరహితమూ, అవినాశి అయిన బ్రహ్మ శబ్దతత్త్వమే. దీనియొక్క మొదటి వివర్తము వేదరాశి, శబ్దరాశి. అదే శబ్దబ్రహ్మ జగత్తుకు మూలభూతము. ఆ శబ్దబ్రహ్మే ఆయాపదార్థాలుగా వివర్తం చెందింది. రజ్జుసర్పభ్రాంతియందు రజ్జువు యొక్క వివర్తమే సర్పమైనట్లు శబ్దబ్రహ్మయొక్క వివర్తమే ఈ సర్వజగత్తు. అద్వైత వేదాంతంలో చెప్పినట్లుగా, ఈ వ్యాకరణ శాస్త్రమందు కూడా వివర్తవాదమే వివక్షితంగాని, పరిణామవాదంగాని ఆరంభవాదంగాని కాదు. అధిష్ఠాన సమసత్తాక కార్యము పరిణామము, అధిష్ఠాన విషమసత్తాక కార్యము వివర్తము.

2) మూలాధారం నుండి నాడీమార్గం ద్వారా నాభిదేశాన్ని పొందిన ఆ సంస్కరింపబడిన వాయువుచే నాభిదేశమందు అభివ్యక్తమైన పరాఖ్య శబ్దబ్రహ్మమే పశ్యంతీయనబడును. పరావాక్కు యొక్క ప్రథమవివర్తము పశ్యంతీ వాక్కు. ఇదే సమస్త ప్రపంచానికీ మూలం. పశ్యంతీ వాక్కే వేదరాశి.

పరావాక్కు యోగీశ్వరుల సమాధ్యవస్థలో నిర్వికల్పక జ్ఞానమందు విషయమగును. యోగీశ్వరుల సమాధ్యవస్థలో సవికల్పక జ్ఞానమందు విషయమగునది పశ్యంతీ వాక్కు. పరాపశ్యంతీ వాక్కులు రెండూ కేవలం సమాధ్యవస్థలో యోగులకు మాత్రమే గోచరిస్తాయి. వృత్త్యంతర నిరోధపూర్వకముగా, "అహం బ్రహ్మాస్మి" అను చిత్తవృత్తియొక్క అవస్థే సమాధి అనబడుతుంది.

3) పిమ్మట హృదయ దేశమున చేరిన పూర్వోక్తవాయువుచే హృదయదేశమందు అభివ్యక్తమగు శబ్దము మధ్యమా వాక్కు అనబడుతుంది. ఇతరులకు వినబడనిదీ, ఎవరి హృదయదేశమందు అభివ్యక్తమగునో వారికి మాత్రం వినబడేదీ గనుక దీనికి సూక్ష్మయని పేరు. దీనివల్ల అర్థబోధ కలుగుతుంది కనుక దీనికే స్ఫోటశబ్దమని కూడా పేరు. మధ్యమా వాక్కు జపాదులయందు బుద్ధిద్వారా గ్రహింపబడుతుంది.

4) పిమ్మట ఆ వాయువు హృదయదేశము నుండి ముఖము, ఆ

తరువాత మూర్ధదేశము యొక్క ఊర్ధ్వదేశమును చేరి అచటినుండి బయటకు వెడలుటకు మార్గము లేక అధోదేశము మరలి, ఉచ్చారణావయవములగు తాల్వాది స్థానములను చేరుతుంది. ఆయాస్థానములందు ఆ వాయువుచేత అభివ్యక్తమగు వాక్కు వైఖరియనబడును. ఈ వాక్కు పరశ్రోత్ర గ్రహణ యోగ్యము. మధ్యమా వాక్కు వక్తచే మాత్రము తెలుసుకోదగును. వైఖరీ వాక్కు అందరికీ వినబడును. వైఖరి యనెడి ప్రాకృతధ్వనిచే స్ఫోటాత్మక శబ్దము మధ్యమావాక్కు వ్యంగ్యమగును. ఇదియే అర్థబోధకము. ప్రక్రియాకార్యములన్నియూ ఈ మధ్యమా వాక్కునందే ప్రవర్తించును. వాక్యపదీయంలో ఈవిధంగా చెప్పబడినది–

*"పరా వాజ్ మూలచక్రస్థా పశ్యంతీ నాభి సంస్థితా।*
*హృదిస్థా మధ్యమా జ్ఞేయా వైఖరీ కంఠదేశగా॥*
*వైఖర్యా హి కృతో నాదః పరశ్రవణ గోచరః।*
*మధ్యమయా కృతో నాదః స్ఫోటవ్యంజక ఉచ్యతే॥"* అని.

"ఏదో ఒక చిన్న వస్తువును వెతకబోయిన వ్యక్తికి చింతామణియే దొరికినట్లు శబ్దసాధుత్వమును చెప్పుట కొరకు ప్రవర్తించిన వైయాకరణులు పైన చెప్పినవిధంగా అద్వైతవేదాంతసిద్ధమైన నిర్గుణబ్రహ్మభావమును పొందుచున్నారు. ఇది చాలా ఆనందించదగిన విషయము'' అని శబ్దకౌస్తుభమందు భట్టోజీ దీక్షితులు చెప్పెను.

శబ్దమే బ్రహ్మస్వరూపము అని పాణినీయశిక్షలో ఈ విధముగా సూచన చేయబడినది.

*"ఏవం వర్ణాః ప్రయోక్తవ్యాః నావ్యక్తా న చ పీడితాః।*
*సమ్యగ్ వర్ణ ప్రయోగేణ బ్రహ్మలోకే మహీయతే॥"* అని

పాణినీయశిక్ష - 31.

ఆయా ఉచ్చారణ విధానములననుసరించి మరింత అస్పష్టము కాకుండా, మరింత పీడింపబడకుండా ఆయా వర్ణములు ఉచ్చరింపదగినవి.

బాగుగా సరియైన రీతిలో వర్ణములను ఉచ్చరించినవాడు బ్రహ్మలోకమందు గౌరవింపబడును అని ఆ కారికకు అర్థము. "ఏకః శబ్దః సమ్యగ్ జ్ఞాతః సుష్ఠు ప్రయుక్తః స్వర్గే లోకే చ కామధుగ్భవతి" అని మహాభాష్యంలో చెప్పబడెను. వ్యాకరణ నియమానుసారముగా, అర్థజ్ఞాన పురస్సరముగా బాగుగా ప్రయోగింపబడిన శబ్దము ఐహికాముష్మిక ఫలములనిచ్చును అని ఆ భాష్యమునకు అర్థము.

కాబట్టి శిక్షావ్యాకరణాది శాస్త్ర సిద్ధాంతముననుసరించి శబ్దమే పరబ్రహ్మ స్వరూపమని సిద్ధించినది.


| | | |
|---|---|---|
| **1. Name &** | **:** | **Prof. SRIPADA SUBRAHMANYAM** |
| **Address** | **:** | **Director**<br>**Andhra Pradesh Government Oriental Manuscripts Library and Research Institute**<br>Behind O.U. Police Station, O.U.Campus, Hyderabad-500007<br>Cell : 09848794939, Phone : 040-27097709 |
| **2. Qualifications** | **:** | Vidyapraveena, M.A., Ph.D. |
| **3. Studied** | **:** | Studied Nyaya, Vyakarana and Vedanta Sastras traditionally under Guru Brahma Sri Goda Subrahmanya Sastry Garu, Kanchipuram. |
| **4. Awards** | **:** | 1) Best Teacher award by Govt. of A.P.<br>2) Advaita Siddhi Ratnakara<br>3) Sastracharya. |

# శ్రీ వైఖానస కల్పసూత్ర వైశిష్ట్యము

శ్రీ వైఖానస విద్యాభూషణ, ఆగమాచార్య
పండిత వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు, నూజివీడు

**యేన వేదార్థ విజ్ఞేన లోకానుగ్రహ కామ్యయా**
**ప్రణీతం సూత్రం మౌఖేయం తస్మై విఖనసే నమః**

శ్రియః పతియు అవాప్త సమస్త కాముడును సమస్త కల్యాణ గుణాకరుడునునగు, శ్రీమన్నారాయణుని లీలా విభూతియగు ఈ సువిశాల ప్రపంచమునందు భారతభూమియొక్కటియే కర్మభూమియై యొప్పుటచే మనదేశము ఒక ప్రత్యేకతను కల్గియున్నది.

ఇందులకు విష్ణుపురాణము ప్రమాణము. విష్ణుపురాణము ద్వితీయభాగము 3వ అధ్యాయమునందు ఇట్లు చెప్పబడియున్నది.

**అత్రాపి భారతం (వర్ష) శ్రేష్ఠం జంబూద్వీపే మహామునే**
**యాలోహి కర్మ భూరేషా తతో2నాభోగ భూమాయః**
**అత్రి జన్మ సహస్రాణాం సహస్రైరపి సత్తమ**
**కనాచిల్ల భతే జాన్తుః మానుషం పురాణ సంక్షయాత్**

దీనిభావం :ఓ మైత్రేయా! భగవానుని యఖండ విభూతి దేశకాల పరిమాణ పరిచ్ఛిన్నము లేనిది. అనేక కోటి బ్రహ్మాండములాతని విభూతితో యిమిడియున్నది.

పంచాశత్కోటి యోజన విస్తీర్ణమై సప్త ద్వీప నీపితమై నవఖండాత్మకమై సప్తసముద్ర పరివృతమగు మనము నివసించుచున్న బ్రహ్మాండమున జంబూద్వీపమున భరత ఖండమనునొక్క ప్రదేశం మాత్రమే కర్మభూమియని ప్రసిద్ధి చెందియున్నది.

భరతఖండముగాక తక్కిన దేశములన్నియు కర్మాచరణము నవలంబించుట లేదన్నది ప్రత్యక్ష సిద్ధము.

భువరాది ఆరులోకములందును కర్మాచరణము లేదు. భూలోకమందు మంచి కర్మలాచరించినవారు తమ కర్మఫలమును అనుభవించుటకు మాత్రము ఆ లోకములు ఉద్దేశించబడినవి. అచ్చట కర్మాచరణమునకు తగు అవకాశములు లేవు. కర్మభూమియగు భారతావనియందు జన్మించుట అనేక జన్మములయందు చేసిన సుకృత విశేషము.

భారతవనియందు మనుజుడు ముక్తినొందుటకు కావలసిన సాౖమాగియంతయు సిద్ధమైయుండుటచే ఈ సదవాకాశమును సద్వినియోగం చేసుకుని మానవుడు తరింపగలడని భగవత్పరాశరముని మతమైయున్నది.

ఈయంశమునే వేదములు, మంత్రద్రష్టలు, సూత్రకర్తలగు మహర్షులు, విస్తరించి సిద్ధాంతీకరించియున్నారు.

ధర్మకర్మములకు విహారస్థలములు వేదములు. వేదములు మంత్ర బ్రాహ్మణ సమ్మిశ్రితములు. వేదములలోని మంత్రార్థములు ఆయాబ్రాహ్మణములయందే చూపబడినవి. కాని అయ్యవి వేదవేత్తలకే సుశ్శక్యమగు స్థితి ఏర్పడినపుడు, అతీంద్రియార్థ జ్ఞాన సంపత్తి గల మహర్షులు వేదరాశిని మథించి వైధిక, శారీరక, శ్రౌత సంబంధ విషయములను సులభగ్రాహ్యరూపమున విశదపరచు గ్రంథములుగా రచించిరి. అట్టి రచనలకే కల్పసూత్రములు అన్న నుడికారము ఏర్పడెను. అట్టి కల్పసూత్రములు నాలుగు వేదములకూ కలవు. షడంగములలో కల్పసూత్రముల వైలక్షణము విశేషమైనది. "హస్తౌ కల్పో2థ పఠంతే" – కల్పములు వేదపురుషునకు హస్తసదృశ్యము. వేదమంత్రముల వినియోగమునకు కల్పములే శరణ్యము. కర్త కర్మ సమన్వయమునకు పరిపూర్ణ స్వరూపములే కల్పసూత్రములని చెప్పవచ్చును.

క్లుపూసామర్థ్యే అనుధాతువు నుండి శబ్దముద్భవించినది. కల్ప శబ్దమున కనేకార్థములునై ఘంటికముగానై కానవచ్చుచున్నవి. ఇవి

(1) శాస్త్రము (2)నిబంధనము (3) వేదాంగము (4) సంకల్పము. ఆనందసంహిత వ్యాఖ్యాకారుడు కల్ప శబ్దమునిట్లు వ్యాఖ్యానించెను.

**“కల్ప్యత్ సామర్థ్య వాచినో వ్యుత్పన్నోయా కల్ప శబ్దః**
**సామర్థ్యంచే హవేనార్థ జ్ఞాపకత్వమేవ తాదృశ సామార్థ్య జనకం**
**శాస్త్రం సౌలభ్యపదచ్ఛందో బద్ధమ్ వ ప్రణీయ మానం**
**కల్ప సూత్రం భవతి.” ఇతి**

వేదములలోని మంత్రార్థములను తెలుసుకొని వాని వినియోగ విధానమును యజ్ఞయాగాది క్రతువులయందు అమలు జరుపు ప్రక్రియయే సామార్థ్యముగా తలంపవలెను. అట్టి సామార్థ్యము ప్రపూర్ణశాస్త్రమును ఛంద స్పర్శలేని సులభవాక్యములలో తేలికగా అర్థస్ఫూర్తిని కల్గించుటకు మహర్షులు సూత్ర మార్గమునెన్నుకొనిరి.

అట్టి కల్పసూత్రములు పదునెనిమిదిగా వర్గీకరింపబడెను.

వైద్యనాథ దీక్షితీయ ఆహ్నిక విభాగమును, అష్టాదశకల్పసూత్రములు వర్గీకరణమిట్లు చెప్పబడెను.

**భోధాయనీయ, మాస్తంభనీయం సత్యాషాడం గార్గేయస**
**మాగస్త్యం, శాకాల్య, మాశ్వలాయనం శాంభవయం**
**కాత్యాయన మితి నవాని పూర్వసూత్రాణి,**
**వైఖానసీయం, శౌనకీయా, భారద్వాజా, యజ్ఞవల్క్యం, జైమనీయా వాధూలం, మాధ్యందినం, కౌండిన్యం, కౌశీతకీయా, నవాన్య పరసూత్రాణి –**

భోధాయనాది తొమ్మిది సూత్రములు చతుర్వేదమూలకములై శ్రౌత స్మార్త కర్మ ప్రతిపాదకములైన సామాన్యసూత్రములుగా పిలువబడుచున్నవి.

వైఖానసాది తొమ్మిది కల్పసూత్రములు వేద ఉపనిషత్ర్పతి పాదకములై దైవిక శారీరక కర్మలతోబాటు విష్ణ్వారాధనా ప్రక్రియనుకూడా విశేషముగా చెప్పినందున వీనిని అసామాన్య సూత్రములనిరి.

యజ్ఞస్వరూపుడగు విష్ణ్వారాధన విధానమును (దేవయజనమును) వైఖానస కల్పసూత్రము విశేషముగా చెప్పినది.

ఐహికాऽముష్మిక ఫలములనిచ్చు కర్మ కలాపమంతయు తుల్యన్యాయముగా వైఖానససూత్ర శాస్త్రములందే చెప్పబడెను. అష్టాదశ కర్మసూత్రములలో వైఖానస కల్పసూత్రము స్వయం సంపూర్ణము.

సర్వాంగసుందరమని పూర్వులే నొక్కి వక్కాణించారు.

బ్రహ్మవైవర్తమందిట్లు చెప్పబడెను.

**త్రిమూర్తీనాం యథావిష్ణుః, శివానాంతు సదాశివః**
**ధర్మాణాం వైష్ణవ్యే ధర్మః స్మృతిణాం మానవస్మృతిః**
**విప్రాణాం వేదవిసుషాం యథా వైఖానసోవరః**
**సూత్రాణాం తత్ప్రణీతంతు, తథా్రశేష్ట తమాస్మృతం**

త్రిమూర్తులలో విష్ణువు, శివులలో సదాశివుడు ధర్మములలో వైష్ణవ ధర్మము, స్మృతులలో మనుస్మృతి, వేదవిదులైన విప్రులలో వైఖానసులు ఎట్లు శ్రేష్టులో అట్లే కల్పసూత్రములలో వైఖానస కల్పసూత్రము శ్రేష్టమైనది అని భావము.

**ఈ కల్పసూత్రమునకు గల అన్వర్ధనామములు**

1. వైఖానస కల్పసూత్రము 2.శ్రీ సూత్రము 3. శ్రీ శాస్త్రము 4.వైఖానస భగవచ్ఛాస్త్రము 5. కౌఖేయస సూత్రము. ఇట్లు వివిధ నామములు లోకమున ప్రచారమున కలవు. పై కారణములలో శ్రీ వైఖానస కల్పసూత్రమునకు కౌఖేయస సూత్రమన్న విషయమును కొంత విశదపరచెదను.

సూత్ర వాక్యము : - ఉఖాస్వగ్నీ నాదాయ ఘుల్యాంకపాల మారోప్యం తమ్న మూర్తిపనీయం ఇత్యునాహరంతి. ఇత్యాది వాక్యములు ప్రమాణములు.

ఉఖాపాత్రచే సంస్కారములు పొందువారు వైఖానసులు. ఉఖాయను పేరుగల యజ్ఞపాత్రయందుత్పన్నము చేయబడిన అగ్నియే ఉఖాగ్నియనబడును. ఆ యగ్ని కలవారలు, ఔఖేయులు. వారి విధులను నిర్ధుష్టంగా చెప్పినవే ఔఖేయస సూత్రములు.

ఉఖాగ్ని స్వరూపం ఇట్లు చెప్పబడెను -

ఉషోదయ సూర్యకిరణ స్పర్శను పొందుచున్న వల్మీకమృత్తిక ఊక, గంధ్రయిసుక, పెంకుల చూర్ణము మేకయొక్కయు, లేడియొక్కయు, వెంట్రుకలను కలిపి పలాశ కషాయముతో నూరి ప్రాదేశమాత్రము అనగా ఎనిమిది అంగుళముల ఎత్తు అరత్రి ప్రమాణము అనగా ముడిచిన పిడికిలి

మూలనుండి మోచేతి చివరవరకు గల కొలత - చతురస్రముగా తయారుచేయు పాత్రను ఉఖాపాత్రయందురు.

ఉఖాపాత్ర ప్రయోగమును గూర్చి శ్రౌతముననిట్లు చెప్పబడెను. నేతిలో ముంచిన గోకరీషమును ఉఖాపాత్రయందుంచి ఆ పాత్రను ఆహవనీయాగ్నిపై వేడిచేయ ఆ పాత్రలోని పిడక నిప్పుకణికవలె మారిన పిదప మూమి దర్భను ఆయాగ్నియందు ఉత్తపనముచేసి ఆయగ్నిని పంద్రెండు దినములు రక్షించి అందు ఆర్యాన్‌యము అను యజ్ఞము చేయవలెనని చెప్పబడినది. పై నుదహరించిన సంస్కారములు పొందిన అగ్నినే ఉఖాగ్ని అని వ్యవహరించిరి. ఇట్టి సంస్కారములతో కూడిన ఉత్తపనాగ్నియే వైఖానసులకు జాతకర్మాది - దహనసంస్కార పర్యంతము ఆత్యంతావశ్యకముగా చెప్పబడుటచే ఈ సూత్రమునకు ఔఖేయస సూత్రమన్న సార్థక నామమేర్పడినది.

జాతకర్మ - అంత్యష్టియందును ఉఖాపాత్ర ప్రయోగం గలదు. ఈ పాత్రకు ఉఖా - శరావం - కపాలం - మున్నగు ప్రయోగమందు వాడబడెను.

శ్రీ వైఖానస కల్ప సూత్ర వైశిష్ట్యమును ఇతః పూర్వమ్ పలువురు మహర్షులు పండితులు కూడా వివరించిరి. ఆయా మహర్షులయొక్కయు, పండితులయొక్కయు వైశిష్ట్యపూర్వక ప్రయోగములను నిజమాత్రముగా చూపెదను.

1. మనువు - పుష్పమూల, ఫలైర్వాపి కేవలైర్వర్తయోత్సదా కాలక్వై
   స్వయం శీర్ణైర్వైఖానస సమత్ స్థితః, ఇతి
2. వ్యాసః - మూలైరేకే ఫలైరేకే పుష్పైరేకే దృఢవ్రతాః
   వర్తయన్తి యథాన్యాయా వైఖానస మత్స్థితా, ఇతి
3. గౌతమః - శ్రీమాణ కేనాగ్ని మాధాయా2గ్రామ్యభోజీ, ఇతి
4. యమః - శ్రీమాణకేన విధానేన సాయం ప్రాతరుపస్పృశ్ ఇతి
5. శంఖ - తిఖితౌ - శ్రీమణకేనా2గ్ని మాధాయ కాలే కురువింద్త్యాది
6. హరితః - వానప్రస్థో గ్రామ్యా ఔషధీః పరివర్ఛయత్
   త్రేతాగ్నినాం స్థానే శ్రీమణకాగ్ని మాధాయ

7. వశిష్టః – శ్రీమణకేనాగ్ని మాధాయా2హితాగ్నిః. ఇత్యాదిః

8. బోధాయనః – వానప్రస్థో వైఖానస శాస్త్ర సముదాచారో వనే
మూలఫలా2శీత్యాధి

9. ఆపస్తంభః – ఏకాగ్ని రనికేత ఇతి

10. కపర్ధి భాష్యే – గార్హపత్యా దీనాం త్రేతాగ్నీనాం స్తానేయస్యై
కాగ్నిః ఔపాసన ఏవ – వైఖానస సూత్ర దృష్టత్వాత్ ఇత్యాది.

11. జైమినియా సూత్ర్ – భారద్వాజ పూర్వం యధా వైఖానస పూర్వమిత్యాది అత్రి వ్యాఖ్యానమ్ షోడశ రుత్విమీం మధ్యే భారద్వాజస సూత్రిణం ప్రస్తోతారం వైఖానస సూత్రిణం ప్రతిహర్తారం వరమ్ ఇతి.

12. పాంచరాత్ర కపింజుల సంహితాయాం – అష్టాక్షర పరోనిత్యం సవైఖానస ఉచ్యత్ గ్రామ్యాధర్మాణి సర్వాణి వర్జయత్

వేదాంత దేశిక శబ్దవాచ్యులైన శ్రీ శ్రీనివాస దీక్షిత్‌ల వారు వైఖానస కల్ప సూత్ర వైశిష్ట్యమును దశవిధ హేతువులచే ఉత్కృష్టమైనదిగా సిద్ధాంతీకరించిరి.

అదెట్లు అనగా :

అధ సత్సత్వాది సమస్త కల్యాణగుణ విశిష్టాత్ పరబ్రహ్మణః పరబ్రహ్మణః శ్రీమన్నారాయణా నుత్పన్నేన విఖనశ్శబ్ద వాచ్యన చతుర్ముఖబ్రహ్మణాప్రణీతస్య వైఖానస సూత్రస్య సర్వసూత్రోత్తనుత్వేత మాన్త్రోక్త ధర్మానుష్టాత్వణాం సర్వోత్కృష్ట తమత్వేచ దశవిధ హేతవ్యే నిమాప్యంత్ –

1. అఖిల జగత్కారణ భూతేన విఖనసాప్రణీతత్వాత్
2. సర్వసూత్రాది మత్వాత్
3. సర్వకర్మసు శృతి మార్గాను సారిత్వాత్
4. సమంత్రకః సర్వక్రియా ప్రతిపాదిత త్వాత్
5. నిషేక సంస్కారత్వాత్
6. అష్టాదశ శరీర సంస్కార ప్రతిపాదక త్వాత్

7. సాంగక్రియా కలాపవత్వాత్

8. మన్వాద్యైః స్వీకృతత్వాత్

9. అఖిల జగదేక కారణభూత నారాయణైక పరత్వాత్

10. ఏతత్సూత్రోక్త ధర్మానుష్టాన వతామ్వ భగవత్ప్రియ తమల్వోపపత్త్శ్చ ఇతి

**ఏఖర్ణమాభిః అస్యసూత్రస్య సర్వసూత్రోత్తమత్వం**

**ఏతత్సూత్రోత్తి మత్వం ఏతత్సూత్రోక్త ధర్మానుష్టాన దేవ వైఖానసానాం సర్వేభ్యః శ్రేష్టత మత్వంచ శృతి స్మృతి పురాణాధి ముఖేన ప్రతిపాద్యత్ ఇతి**

ఈవిధముగా పది కారణములను (హేతువులను) సోపపత్తికముగా చూపుచూ సిద్ధాన్తీకరించెను.

ఈ సూత్రము వర్షవర్ష హోమమందు, అగ్నిప్రతిష్టాపనయందు శ్రీమణకాగ్ని కల్పమందు, యిత్యాధి శ్రీమస్వీకరణమున, విశేష విధులు విశిష్టముగా చూపెను. –

యజ్ఞములలో ప్రస్తోతారం పదవి వైఖానసులకే ఈయవలెనన్న ధర్మముకలదు.

ఇట్లు వివిధాంశములలో నుత్కృష్టతను కల్గియున్నదగుటచే వైఖానససూత్రము ఉత్తమోత్తమమై సర్వసమగ్రమై స్వయం సంపూర్ణమై ప్రకాశించుచున్నది.

ఇతి శమ్

# ఆగమములు - కల్పసూత్రములు

వివరణ : బ్రహ్మశ్రీ అరుణకుమార్ భట్టరుగారు
లెక్చరర్, సంస్కృత సంస్థాన్
మేల్కోటి (తిరునారాయణ పురం),మాండ్య జిల్లా, కర్ణాటక.

ఆగమములు - భగవంతుని పూజావిధానములను, యజ్ఞయాగాది కర్మలను, వాటిని చేయువిధానాలను, అందుకు ఉపకరించు పరికరములు వాటి ప్రమాణములను, వేదికలు, కుండములు రచించుటకు తగిన వివరములు – ఇటువంటి విషయములను గురించి చెప్పును. ఆగమములు స్థిరమైనవి. స్థిర మనగా ఆచంద్రార్కమూ. అనగా సూర్యచంద్రులున్నంత వరకూ ఈ భూమిపై దేవాలయాది నిర్మాణములు పూజా విధానములు నిరంతరం జరుగుతూ వుండేలాగ వాటి కార్యకలాపాలను నిర్వచించే గ్రంధములు. ఈ కార్యకలాపములకు క్షితి కలుగనీయరాదు. (అనగా Break, నిలిపివేయడం వుండరాదు.) అర్చకులకుగాని, ఋత్త్వికులకుగాని, యజమానులకు గాని, నిర్వహకులకుగాని ఏదేని అడ్డంకులవలన అశౌచాది ఇబ్బందులవలన కష్టము కలిగిననూ పూజాదులు నిలుపకుండా ప్రత్యామ్నాయ పరంగా ఏర్పాట్లు చేయవలెను.

**కల్పము**

కల్పసూత్ర గ్రంధములు ఇవి “కల్పోక్త ప్రకారేన” అని పూజలలో, వ్రతములలో, వ్యక్తులు లేదా కుటుంబ సంబంధమైన దేవతాసంబంధిత ఆరాధనలలో పర్వదినాలలో పండుగలలో జరుపుకొనే దైవిక కార్యక్రమాలకు వర్తించునట్లు భావించవచ్చును. ఇటువంటి వాటికి ఉదాహరణలు గణపతి వ్రతం, సత్యానారాయణ వ్రతం, మహాలక్ష్మి వ్రతం, త్రినాధ వ్రతం వంటి

వ్రతములు ఆరాధనలు.

యిష్టకములు అంటే కోరికలతో చేసే పూజాధికములు కామ్యకములు అనగా ఫలితాన్ని ఆశించి పుత్రపౌత్రాధి, ధనార్జనాధి కోరికలకు ఫలితం ఆశించి చేసే పూజలు, హోమాలు, సత్పర్పణలు, దానాలు వంటివి కల్ప సూత్ర ప్రకారంగా చేయబడును. అందుకని వీటిని 'చర'ములు అని భావించుట కలదు.

కల్పసూత్రములు అన్నింటా చరములు అని తలుంచుటకు వీలు కలుగదు. ఉదాహరణకు వైఖానస కల్పసూత్రములను భగవత్ శాస్త్రముగా చెప్పుదురు. ఇది అన్ని కాలాలకు ఉపయోగిస్తుంది. ఈ శాస్త్రమును అనుసరించి, ప్రపంచంలో సనాతనధర్మానికి భూమిమీద మహోత్కృష్టమైన తిరుమలకొండపై వెలసియున్న శ్రీవేంకటేశ్వరుని పూజా కార్యక్రమాలన్నీ చేయబడుతున్నాయి. వైఖానస కల్పసూత్రాలే ఇక్కడ పూజాలకు ఆధారము.

అదేవిధంగా అనేకచోట్ల దేవాలయాలలో వైఖానస ఆగమ విధులు పాటించబడుతున్నాయి.

గ్రంథ సమీక్ష :

# శ్రీ పాద్మ సంహిత

శ్రీ పాద్మ సంహితలో జ్ఞానపాదము, యోగపాదము, క్రియాపాదము మూడు కల్పి ప్రథమ సంపుటముగా మైసూరునగరమునందున్న ప్రాచీన సంస్కృత గ్రంథ ప్రకటన విశ్వ సంస్థ (International Academy of Sanskrit Research ) వారు ప్రచురించిరి. ఈ గ్రంధమును శ్రీమాన్ గోమఠం రామానుజ జ్యోతిషి వారు ప్రచురణ నిర్వహించిరి. ఈ గ్రంధము సంస్కృతములో వున్నది. వైష్ణవాగమములలో వైఖానస ఆగమము, పాంచారాత్ర ఆగమము అను రెండు ముఖ్యమైనవి. ఈ శ్రీపాద్మ సంహిత అను గ్రంథము శ్రీ పాంచారాత్ర దివ్యాగమమును ప్రతిపాదించును. శాస్త్ర ప్రారంభమున కణ్వ మహర్షి భగవంతుని ఆగమము గురించి, శాస్త్ర విషయములను గురించి నిర్దేచించమని ప్రశ్నించినట్లుగా ప్రారంభం అవుతున్నది.

ఆసీనమాశ్రమే కణ్వం కణ్వాశ్రమనివాసినః
నిశ్రేయస కరం కర్మ ప్రస్టుమా రేభిరే మునిః

భగవంతుడైన ఓ కణ్వమహర్షీ! సాంగోపాంగంగా, సవిస్తారంగా వేదాంత శాస్త్రాలను కైవల్యాన్ని యిచ్చే కల్పముల గురించి మాకు వినిపించవలసినది అని ప్రార్థించారు. అప్పుడు కణ్వ మహర్షి తాను బ్రహ్మ సంవర్తనుడు కపిలుడు వంటి వారినుండి తెలుసుకున్న జ్ఞానాన్ని ఋషులందరికి వినిపించారు.

**జ్ఞాన భాగము**

ఇందు చతుర్ముఖ బ్రహ్మ సంవర్తనుని సంవాదముగా జ్ఞాన విషయములు పాంచరాత్ర మహిమ, పాంచరాత్ర శబ్ద మహిమ, సృష్టి విచారము, వటపత్రశాయి పద్మనాభుడై ఉండగా జరిగిన చతుర్ముఖ సృష్టి, బ్రహ్మకు

పరమపురుష దర్శనము, సృష్టి స్థితి సంహార విషయములు, బంధ మోక్షములు వాటి వివరణ, వాసుదేవ మూర్తి ముక్త స్వరూపము, సంసారమున వుండే బంధన – అందుండి మోక్షము, ముక్తాత్మలు, పరమపురుషుడైన వానిని చేరు మోక్ష నిరూపణము. ప్రకృతి పురుషుల సంయోగము, సర్వ క్రియాత్మక జ్ఞానములు ఇవ్వబడినవి.

పాంచరాత్ర విధి పాంచరాత్ర దీక్ష దీనికి సంబంధించిన వస్తు స్వరూపములు, ప్రకృతి వికృతి నిరూపణము, ప్రకృతి యొక్క ప్రతిరూపముగా ఉద్భవించే జగత్తు సృష్ట్యాధి విషయములు పరమాత్ముడైన నారాయణుని వర్ణణ, నిష్కామ కర్మ కలిగించే బ్రహ్మ ప్రాప్తి, బ్రహ్మప్రాప్తి కావలసిన సాధనా సంపత్తి, విమలీకృతమైన చిత్తము మనస్సు ఈ గ్రంధం తెలుపుచున్నది.

సత్వ రజ స్తమో గుణాలు వాటి వలన కలిగే భావ లక్షణాలు సత్వ నిష్టతో కలిగే సత్య జ్ఞాన ఫలితాలు, రజస్సుతో కలిగే ఆహంకారాది వికారాలు కూడా చెప్పబడినవి. విజ్ఞానోపాయము, తపచ్చర్య, సాత్విక గుణ వృద్ధి, నిష్ట వంటి విషయముల గురించిన ప్రస్తావన వున్నది. సాయుజ్యాది మోక్ష విషయమలు కూడా వున్నవి.

**యోగ భాగము**

ఈ యోగభాగము యోగాంగముల నిరూపణ, యోగాసనాల ప్రాణాయామ విధి నిరూపణ, వాటి లక్షణము, ప్రాణాయామ ఫలితం, మనస్థైర్యం వంటి ఫలితాలు వివరించబడినవి.

ధారణ లక్షణాలు, అష్టాదశ మర్మ స్థానాది విషయాలు, శరీరమున పంచభూత స్థాన విభాగము తెలుపబడినవి. ధ్యాన లక్షణము, ధ్యాన ఫలము జాగ్రతాధి అవస్థల వివరణము, ధ్యేయ సుభాశ్రేయ స్వరూపము, సమాధి, ధ్యాన పద్ధతులు యివ్వబడినవి. ఇవి క్లుప్తముగా యోగ భాగ మందలి విశేషములు.

**క్రియా భాగము**

ఆచార్య లక్షణములు, భగవన్మూర్తి యొక్క యజనము, పూజాస్థాన విశేషము, భూ పరీక్ష, భూ వాస్తు కల్పన, బలి ప్రదానం మొదలైన ప్రక్రియలు నిర్వహించుట, బ్రాహ్మణాది వర్ణముల వారి, వాన ప్రస్థనమున వున్న వారిని సమాఖ్య పరచి నిర్వహించవలసిన విధులు, భాస్కరాధి దేవత స్థాన ద్వారా నిరూపణము, వారి అర్చనా ఫలము, వారి పరివార దేవతల అర్చనా ఫలము, దేవతా బేధములబట్టి అనుసరించవలసిన పూజా వివరములు, మందిర నిర్మాణ విధులు. రైతులు, వాణిజ్యులు, కార్మికుల విధులు, వారు వుండవలసిన స్థలాలు, హోమ కుంభాది స్థాపనలు, విఘ్న నివారణ విషయాలు ఇవన్నీ ఉదహరించబడినవి. ధ్వజారోహణ, పుష్పయాగం, ఉత్సవ విగ్రహాల ఊరేంపులు గురించిన విషయాల ప్రస్థాన వున్నది. విమానాల విధులు, వైజయంతకం. పుష్పకం మొదలైన వివరాలు, పరివారదేవతా స్థానములు, అంతర్మండాలది అనగా లోపలి లోలోపలి ప్రాకారములు అర్ధ మండప విధి, ప్రాకార చతుర్ధిశ, గోపురచతుష్టయ వికల్పము అనగా నాలుగు దిక్కులలోను ఉండవలసిన గోపురములయొక్క వివరములు, కోనేరు, గోపురములకు కవాటములు అనగా ద్వారములు లేక తలుపులు. ప్రాంగణమున ఉండవలసిన వస్తువులు. సూర్యాది అష్టాదశ (18) గణములు, వివరించబడినవి.

నారాయణ మంత్రంలో వివిధ బీజాక్షరసంపుటులు, వాటి జపవిధానము, ఉపదేశ రహస్యములూ వివరిస్తుందీ పాద్మసంహిత! పూజ్యశ్రీ వేదవ్యాస గురుదేవులు తమ గ్రంధం 'ఆగమ శాస్త్ర రహస్యాలు' పేర్కొన్నారు.

మరొక అధ్యాయమున రథము దాని ఆకారం, అందు వుంచవలసిన విగ్రహ నిర్మాణములు, రథనిర్మాణమున వాడదగిన కలప, వాడకూడనవి(వర్జనీయాది దారుని), దారు సంగ్రహణ కాలము, వృక్షోప స్థానము, వృక్షములను కొట్టి తీసుకొని రావలసిన కాలం ఇటువంటి

విషయాలు వివరంగా యివ్వబడినవి.

మరొక అధ్యాయమున మూల వరులు వారి ప్రమాణము, శిలా లక్షణములు, ఉత్తము శిలకు గుణములు అంతేకాకుండా కూర్చుని వున్న మూలవరుల ప్రమానము(ఆసీన మూర్తి మానం) అలాగే పద్మనాభునివలె లేక శ్రీరంగశాయి శ్రీరంగనాధుని వలె శయనమూర్తి యొక్క మానము, ధ్వంజం వంటి లాంచనమునకు అష్టదిక్కులకు వుండవలసినది, నక్షత్రాది కల్పన ప్రకారం చేయవలసినవి కూడా శ్లోకములలో వివరించబడినవి. బోగమూర్తి ,యోగస్థాన మూర్తి, భోగాసనములు, యోగాసనమున వుండే ఉత్తమ మూర్తులు కూడా సూచించబడినవి. అదేవిధంగా అవతారమూర్తులైన మత్స్యమూర్తి, వరాహమూర్తి, కూర్మమూర్తి, నృసింహమూర్తి, వామన మూర్తి,భార్గవమూర్తి, శ్రీరామ మూర్తి, బలరామమూర్తి, శ్రీకృష్ణమూర్తి, కల్కిమూర్తి వీరి విగ్రహ లక్షణములు చాలా విస్తారంగా వివరించబడినవి. ఉదాహరణకు : శ్రీకృష్ణమూర్తిని గురించి యిచ్చిన 36 శ్లోకాలలో యిచ్చిన వర్ణనలలో మొదటిది,

యాదవస్యాద కృష్ణస్య నిర్మాణ మధునోచ్చతే
కళ్యాణ లక్షణయుతం త్రిభంగ్ం సింహవిష్టరే

అంటే త్రిభంగిమలో వున్న శ్రీకృష్ణ మూర్తిని, కళ్యాణలక్షణయుతుని నిర్మించమని చెప్పారు.



# శ్రీవైఖానస కల్పసూత్రములు

శ్రీమాన్ గంజాం ప్రభాకరాచార్యులు
కార్యదర్శి, శ్రీవిఖనస ట్రస్ట్, తిరుమల

అచింత్య దివ్యాద్భుత నిత్యయవ్వన స్వభావ లావణ్య రత్నాకరుడు అయిన శ్రీమన్నారాయణుడు సమస్త ప్రజానీకానికి ఆరాధ్యదైవం. సర్వవ్యాపకుడు నిగ్రహానుగ్రహసమర్దుడు సృష్టిస్థితి లయకర్త అగు ఆ పరమాత్ముని ఆరాధించటం, సాయుజ్యస్థితిని పొందటం, ఆ పరంధాముని ఉద్దేశించి జప-హోమ- అర్చన- ధ్యానములనెడి వైదికకర్మలు యథాశక్తి ఆచరించటం మనందరి కర్తవ్యం.

మానవుడు జన్మించినది మొదలు వైదికసంస్కారములను అనుష్టిస్తూ జీవనవిధానాన్ని వైదికమార్గంలో పయనింపచేస్తూ తన జన్మసాఫల్యతను పొందుటకుగాను మహర్షులచే అనేక కల్పసూత్ర గ్రంథములు ఉపదేశింపబడినవి. ఈ కల్పసూత్రములు వేద సంబంధములు.

వేదసంబంధములైన కల్పసూత్రములు శారీరకములని దైవికములని రెండు విధములు. ఇందు దైవిక కల్పసూత్రములలో మొట్టమొదటిది శ్రీవిఖనో మునీంద్రులచే అనుగ్రహింపబడిన శ్రీవైఖానసకల్పసూత్రం.

శ్రీవిఖనోమునీంద్రులు సర్వజనసంరక్షణార్థమై శ్రీమన్నారాయణుని యొక్క హృదయకమలము నుండి ఆవిర్భవించి దండకమండలములను ధరించి ద్వాదశోర్ధ్వపుండ్రవిరాజితుడై శ్రీమన్నారాయణపరాయణపరుడై వైదికమార్గమున శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రమును భృగు-మరీచి-అత్రి-కశ్యప మహర్షులకు ఉపదేశించారు.

ఈ మహర్షులు ఆచార్యోపదేశము శిరసావహించి క్రమముగ అధికార-సంహిత-తంత్ర-కాండములను పేర్లతో శ్రీ వైఖానస భగవచ్ఛా స్త్రమును రచించి లోకవ్యాప్తిచేసియున్నారు. ఆ శాస్త్రమే నేడు గ్రామాదిపట్టణ

పర్యంతము విరాజిల్లుతూ కలియుగ దివ్యక్షేత్రంగా ఈ భూమండలానికే మకుటాయమానంగా విరాజిల్లుచున్న తిరుమల శ్రీవేంకటేశ్వరుని దివ్య సన్నిధానములో కూడా అవిచ్ఛిన్న వంశపరంపరాగతంగా అర్చన -ఉత్సవ-స్నపన-ప్రాయశ్చిత్త- విశేష పూజాదులతో ఆచరింపబడుతుంది.

వైదికమార్గమున ప్రసిద్ధిచెందిన శ్రీవైఖానసభగవచ్ఛాస్త్రమునకు ఆధారగ్రంథము ఆద్యగ్రంథము ప్రామాణికము శ్రీవైఖానసకల్పసూత్రము. ఈ సూత్రమునందు 32 ప్రశ్నలు గలవు. అందు

గృహ్యసూత్రము 7 ప్రశ్నలుగనూ,

ధర్మ సూత్రము 3 ప్రశ్నలుగనూ,

ప్రవర సూత్రము 1 ప్రశ్నగనూ,

శ్రౌతసూత్రము 21 ప్రశ్నలుగనూ విభజింపబడినవి. వీనిలో

## గృహ్యసూత్రము నందు

నిషేక-ఋతుసంగమన-గర్భాధాన-పుంసవన-సీమన్త-విష్ణుబలి మొదలగు 18 సంస్కారములు, పంచమహాయజ్ఞములు పాకయజ్ఞములు వాటి ప్రాయశ్చిత్త విధానములు, కాలములు - అనుష్టాన విధానములు ఉపదేశింపబడినవి.

ఇంకా ఇందు ఆఘూరవిధానము, గృహార్చాబింబప్రతిష్ఠ, విష్ణ్వర్చనా విధానము, పుణ్యాహప్రక్రియ, వాస్తుహోమము, సహస్రచంద్రదర్శన విధానము సమంత్రకముగా నిరూపించబడినవి.

ధర్మసూత్రమునందు

బ్రహ్మచారి - గృహస్త- వానప్రస్త - సన్యాన భేదములు వారి వారి ధర్మములు విశేషముగా ప్రతిపాదింపబడినవి. ఈ ధర్మసూత్రమునందే చాతుర్వర్ణములలో జన్మించిన సంతానము యొక్క కర్మలు వారి పేర్లు ఉపదేశింపబడినవి.

ప్రవరసూత్రమునందు

విశ్వామిత్ర – వశిష్ట – జమదగ్ని మొదలగు ఎనిమిది మంది మహర్షుల యొక్క గోత్రప్రవరలు నిరూపించబడినవి.

## శ్రౌతసూత్రమునందు

హవిర్యజ్ఞ – సోమయజ్ఞముల ఆచరణవిధానము, కాలము, వాటి ఫలితములు, యాగకుండాది నిర్మాణములు సాంగోపాంగముగ చర్చించబడినవి.

శ్రీమద్వైఖానసకల్పసూత్రము యొక్క విశిష్టతను వివరించుచూ వేదాన్త దేశికులు (శ్రీనివాసమఖి) దశవిధహేతువులతో ఇది పరమ ఉత్కృష్టతను పొందిన విధానమును, పరమవైష్ణవత్వము సాధించిన తీరు, శృతిమార్గమును అవలంభించిన విధానము నిరూపించియున్నారు.

దైవిక కల్పసూత్రములలో ప్రసిద్ధి చెంది ప్రప్రథమ స్థానమును పొందిన ఈ వైఖానసకల్పసూత్ర విశిష్టత ఆపస్తంబ – బోధాయన – గౌతమ – గోభిలగృహ్యసూత్రములందు, మనుస్మృతి గ్రంథమునందు ఆయా సందర్భములలో నిరూపించబడినది.

శ్రీమద్విఖనోమునీంద్రులచే ప్రణీతంబైన శ్రీవైఖానస కల్పసూత్రోక్త అష్టాదశ శారీర సంస్కారములచే సంస్కృతుడైన ఆచార్యుడే ఆలయమునందు శ్రీవైఖానస భగవచ్ఛాస్త్ర విధిగా సాకారార్చన చేయుటకు, ప్రతిష్టా – ఉత్సవ – స్నపన – ప్రాయశ్చిత్తాదులు ఆచరించుటకు అర్హుడుకాగలడని భృగు – మరీచి – అత్రి – కశ్యప మహర్షులు తమ తమ సంహితా గ్రంథము లందు ఆదేశించి యున్నారు.

"విష్ణ్వంశజశ్చ విఖనా మునీనాం ప్రథమోమునిః!"

# పాంచరాత్రాగమము

## పూజ్యశ్రీ డా. వేదవ్యాస గురుదేవులు

ఆగమశాస్త్రము దేవాలయ నిర్మాణము భగవంతుడి విగ్రహానికి ఉండవలసిన సాముద్రిక శుభలక్షణములు గుడిలో చేయవలసిన పూజా విధానం ఆలయప్రతిష్ఠా కల్పము, దేవాలయ నిర్మాణము, ధ్వజస్థంభము, ముఖమండపం గోపురం, గర్భలయం అంతరాళం వంటివి, వుండాల్సిన ఆకారము కొలతలు – మొదలైన శాస్త్రవిషయాలు అనేకం వర్ణించబడే శాస్త్రము!

ఆగమాలు ప్రధానంగా మూడు రకాలు! (1) శైవాగమములు, (2) వైష్ణవాగములు, (3) శాక్తేయ ఆగమములుగా విభజించవచ్చు! శైవాగమములు శివపూజా సంబంధమైన ఆగమశాస్త్రం గురించినవి. వైష్ణవాగమములు విష్ణుమూర్తియొక్క ఆరాధన, పూజ, కళ్యాణోత్సవం, ఇతర ఉత్సవాల విధానముల గురించి వర్ణిస్తాయి! శక్తిస్వరూపిణీయగు జగన్మాత (1) మహాలక్ష్మి, (2) మహాశక్తి, (3) మహాసరస్వతి జ్ఞాన స్వరూపిణీ శుద్ధమైన స్పటికాకారంలో తెల్లని కలువపూవులు ధరించి తెల్లతామరపద్మంలో వీణాపాణియై ఆరాధించబడుతున్నది. ఇలా మహాశక్తి మూడువిధములుగా అనగా రాజసిక, తామసిక, సాత్త్వికములుగా ఆరాధించబడుతున్నవి. అందులో రాజసికశక్తి దుర్గ, లలితాస్వరూపిణిగానూ, తామసికరూపంలో భద్రకాళి, మహాకాళి, స్మశానకాళి, భవతారిణి అనబడే మోక్షస్వరూపిణియగు కాళీరూపాలతో పూజింపబడుతున్నది. తామసికశక్తులగు కాళికారూపాలు నల్లగానూ, రాజసికశక్తులగు దేవి స్వరూపాలు అగ్నివర్ణంలోనూ, సాత్త్వికరూపిణియగు దేవీరూపాలు లేత గులాబిరంగుతో కలిసిన తామరపూవు వర్ణంలోనూ ధ్యానించబడతాయి. శాక్తేయాగమాలలో ఈ త్రిగుణాత్మకమైన

శక్తిని లేదా – ఈ మూడింటినీ సంపుటిచేసి మహాత్రిపురసుందరిగానూ రాజరాజేశ్వరిగానూ ఆరాధించబడుతున్నది.

ఇకపోతే వైష్ణవాగమాలు ప్రధానంగా రెండురకాలు! (1) వైఖానసాగమం, (2) పాంచరాత్రాగమం! వైఖానసాగమం విఖనస ఋషిప్రోక్తమైన ఆగమం కనుక వైఖానసమని పేరు కలిగినది! ఇకపోతే పాంచరాత్రాగమం గురించి ఇక్కడ వివరంగా తెలుసుకుందాం!

## పాంచరాత్రాగమం:

శ్రీమద్భాగవతంలో శ్రీమహావిష్ణువు ప్రధానదేవతగా చెప్పబడినాడు! మహాభారతం శాంతిపర్వం 334–అధ్యాయం ఆదిగానూ భాగవతపురాణ విష్ణుపురాణములోనూ వర్ణించబడింది! నారాయణీయము, శాండిల్యసూత్రము విశేషంగా విష్ణుఆరాధన గురించి వర్ణిస్తాయి. పాంచరాత్రాగమం వేదం ప్రమాణంగా పరంపరగా వచ్చినది. భగవద్ రామానుజులు గురువైన యామునాచార్యుల వారు తమ "ఆగమప్రావీణం" అన్న గంథంలో సప్రమాణంగా తర్కంలో ఋజువు చేశారు!

"పాంచరాత్ర" ఆగమం అన్నపేరు పంచ+రాత్ర అనగా అయిదు రాత్రులలో విష్ణుభగవానుడే స్వయంగా ఉపదేశించిన ఆగమశాస్త్రం! వైకుంఠములో విష్ణుభగవానుని నిత్యసేవకులైన అనంత, గరుడ, విష్వక్సేనులకు బ్రహ్మ రుద్రులకు అయిదురాత్రులలో ఉపదేశించబడినదే ఈ పాంచరాత్రాగమం!

"రాత్ర" అన్న శబ్దమునకు = జ్ఞానం అన్న రహస్యార్థం కూడా కలదు! ఈ దృష్టితోచూస్తే "పాంచరాత్రము" అనగా అయిదు రకములైన జ్ఞానం అని తాత్పర్యం! ఏమిటీ, అయిదురకములైన జ్ఞానం? అంటే (1) ఈ బ్రహ్మాండసృష్టి ఎలాజరిగిందో చెప్పే "సృష్టిక్రమం", (2) సృష్టిలోని జీవులకు ముక్తిప్రదాతైన విష్ణుమూర్తి జీవులకు అనుగ్రహించే 'ముక్తి' అనే స్థితి – ఎలా వుంటుంది? (3) ఈ ముక్తికి, ప్రధానమార్గములైన, (4) యోగం, వైషయకం

అనగా ఇహలోకసంబంధమైన విషయములూ, (5) అర్చన అనగా విగ్రహారాధన రూపంలో పరమాత్ముడిని ఆరాధించే విధానమూ.

"వ్యూహం" అనగా భగవంతుడు విశ్వంలో నాలుగు విధాలుగా ఏర్పడివుండే భగవంతుని – 4 స్వరూపాలు 'వ్యూహములు' అంటారు! ఇవి ఏవంటే (బి ) వాసుదేవ, (లీ) సంకర్షణ, (బీ) ప్రద్యుమ్న, (ఖి) అనిరుద్ధ – వ్యూహములని నాలుగు వ్యూహములు చెప్పబడినవి!

ఇలా సృష్టిలో ప్రత్యక్షమైన విష్ణుభగవానుని నాలుగు అంశములతో ఏర్పడ్డ ఈ నాలుగు వ్యూహములకూ పైనగా – సృష్టికంటే పైన పరతత్త్వస్థితిలో వుండే దశ 'పరం' అనగా "పరవాసుదేవుడు" అని రామానుజులు వ్యాఖ్యానించారు!

ఈ నాలుగు వ్యూహముల రూపాల విగ్రహాలు శ్రీరంగంలోనూ, తిరమలలోనూ కంచివరదరాజస్వామి కోవెలవైన గర్భగుడి విమానం మీద – నాలుగు దిక్కులకూ చెక్కిన విగ్రహాలు – ఈ నాలుగువ్యూహాల రూపాలని అనుసరించి ప్రతిష్ఠించారు! శిఖరం మీద పైన పరం అనగా పరమాత్మ రూపం :– ఆయనకి ఆకారం లేదు కనుక కలశం ఆకారం గానూ, దాని చివర సూదివంటి సూక్ష్మబిందువుగా ఆకాశంలోకి వ్యాపించిన పరతత్త్వగానూ ఆలయంలో కనిపిస్తాయి!

## పాంచరాత్ర–గ్రంథాలు :

ఈ పాంచరాత్ర ఆగమం గురించిన ప్రధాన గంథములు 16. అవి ఏమనగా :–

1) **అహిర్బుధ్న్య సంహిత :–** (3880 శ్లోకాలు 60 అధ్యాయాలు కలది) భగవంతుని నాలుగు వ్యూహములు గురించి వాటి మూల మంత్రములు, యంత్రములు, రోగనివారణకూ, భూతపిశాచాల వంటి గాలిదోష నివృత్తికి మంత్రసిద్ధికి సంబంధించిన విషయాల్ని వర్ణిస్తుందీ సంహిత!

**2) అనిరుద్ధ సంహిత (34-అధ్యాయాలు) :-** దీనినే అనిరుద్ధ - సంహితోపనిషత్ అనికూడా పేర్కొంటారు! ఇందులో మంతోపదేశ విధానము. తెలిసీతెలియక చేసిన పాపముల నివృత్తికి 'ప్రాయశ్చిత్తములు', పాపములు, మహాపాపములు, పాతకములూ - వాటికి ఫలితములూ, వాటి నివృత్తికి ప్రాయశ్చిత్తములు వర్ణిస్తుంది!

హోమ, అగ్నిహోత్రములవంటి వివిధ కర్మకాండలగురించి; ఇంకా నానారకాల దేవతా విగ్రహాలకుండవలసిన రూపాలు, లక్షణాలు, ఆగమముద్రలు వర్ణిస్తూందీ సంహిత.

**3) అగస్త్య సంహిత :-** (44 అధ్యాయాలు-4 కాండలు) ఇది బృహత్తర పాంచరాత్రగమశాస్త్ర గ్రంథం! ఇందులో నాలుగు కాండలు (**ఠ**) వశిష్టకాండ, (**ఠఠ**) సంకర్షణకాండ, (**ఠఠఠ**) లింగకాండ, (**ఠఖీ**) సౌరకాండ అన్న నాలుగుకాండలు!

దేవతావిగ్రహాలు, వాటిని తయారుచేయడం అందులో వాడే వస్తువులు వాటిలో ప్రాణప్రతిష్ఠ, మంత్రసిద్ధిని స్థాపించడం, అవి దర్శించి పూజించిన వారికి కోరికలు తీరడం లాంటి మహిమను ప్రాణప్రతిష్ఠద్వారా ఇచ్చే ఆధ్యాత్మిక మంత్రకాండనూ వర్ణిస్తుందీ సంహిత.

**4. ఈశ్వర సంహిత (24 అధ్యాయాలు) :-** ఇందులో మంత్రదీక్షా రకాలు మంత్రోపదేశం విధానం, ధ్యానం, జపం, పురశ్చరణ, ఆత్మ నిగ్రహం గురించి వర్ణించి పవిత్ర విష్ణుక్షేత్రమైనయాదవాద్రి అనబడే మేల్‌కోటి క్షేత్రం గురించి విస్తారంగా వర్ణిస్తూ ఈ యాదవాద్రి గురించిన అధ్యాయాలు రామానుజుల కాలంలో సంగ్రహించబడి వుండవచ్చని పండితుల ఊహ!

**5. జయాఖ్య సంహిత :-** ఇది పాంచరాత్ర ఆగమము గ్రంథములు అన్నింటిలోకి ప్రధానమైనది. ఇందులో 33-పటలములలో సృష్టి

క్రమం, యోగాభ్యాసము, మంత్రోపదేశము, మంత్రపుర్చరణ, మంత్రసిద్ధి, వివిధ విష్ణు మంత్రములు, విష్ణు అర్చనా పూజా విధానము, హోమ విధానము, మంత్రదీక్ష చెప్పబడినాయి.

పాంచరాత్ర ఆలయముల వర్ణన – వాటిలో జరగవలసిన పూజావిధానం, వైష్ణవచారమూ, వివిధ పాపములు, పాతకములు వాటికిప్రాయశ్చిత్తములు తెలిపే గ్రంధము, జయాఖ్యసంహిత!

**6. కాశ్యప సంహిత :–** ఇది 12 అధ్యాయములు గల సంగ్రహమైన గ్రంథం! ఇందులో విషములు, విషవైద్యము, విషముల నివారణ, విషప్రయోగాన్ని రద్దుచేసి ప్రాణాన్ని రక్షించే మంత్రాలు నిర్విషీకరణ విధానం వర్ణించబడినవి!

**7. మహాసనత్కుమార సంహిత :–** ఇది 40 ఖండములు, నాలుగు కాండలు కలిగిన చాలా పెద్దదైన బృహత్తరగ్రంధము! పదివేల శ్లోకములు, అనేక ఆరాదనా విషయాలతో నిండివున్నది.

**8. పాద్మ సంహిత :–** ఇది 31 అధ్యాయాలుగల సంహిత! నారాయణ మంత్రంలో వివిధ బీజాక్షరసంపుటులు, వాటి జపవిధానము, ఉపదేశ రహస్యములూ వివరిస్తుందీ పాద్మసంహిత!

**9. పరమ సంహిత :–** ఇది 31 అధ్యాయములు కలిగినది. ఇందులో సృష్టిక్రమం మూలమంత్రములు, బీజాక్షరములు, మంత్రోపదేశం, యోగసాధనా, జ్ఞానయోగ, కర్మయోగముల మార్గములూ, విష్ణు పూజావిధానమూ, చెప్పబడివున్నవి.

**10. పారమేశ్వర సంహిత :–** ఇది 15 అధ్యాయాలు కల సంక్షిప్త గ్రంథం! ధ్యానమూ, భగవంతుని మూర్తిని ధ్యానించుట, మంత్రము జపించుట అన్న – జపధ్యానములలోగల భేదము, క్రతువులు, హోమవిధానములు, పాపములకు ప్రాయశ్చిత్తములూ, వర్ణిస్తుందీ "పారమేశ్వర సంహిత!"

**11. పరాశర సంహిత :–** ఇది 8 అధ్యాయాలుగల చిన్న గ్రంథం! ముఖ్యంగా భగవన్నానమం జపంచేసే మార్గాన్ని జపానికీ హోమానికీ

– శరీరంలో న్యాసం కోసమూ; విగ్రహంలోనూ మంత్రాన్ని స్థాపించే విధానం వర్ణిస్తుందీ సంహిత!

**12. పౌష్కర సంహిత :-** ఈ పుష్కరసంహిత పాంచరాత్రాగమ గ్రంధాలలోకల్లా అతిప్రాచీన గ్రంథమని తెలుస్తోంది.

ఇందులో 43-అధ్యాయాలు కలిగి విగ్రహారాధనా విధానం; వేదాంతవిషయాలు; మోక్ష విషయాలూ తెలుపటమేగాక పాంచరాత్ర ఆచారవంతుడైన మానవుడు మరణించినపుఉ అతనిశరీరానికి చేయవలసిన అంతిమసంసాగ్రం 'ప్రేత-నారాయుఖమూర్తి' మరణించినవారికి ఉత్తమలోక ప్రాప్తి, శాశ్వత ముక్తిపొందే విషయాలను వర్ణిస్తుందీ గ్రంథం!

**13. సుందర్శన సంహిత :-** ఇది 41 అధ్యాయాలుగల గ్రంథం! వేర్వేరు సుదర్శనమంత్రములు వివిధ బీజాక్షరముల సంపుటిని వివరిస్తుంది! ఇందులో మహా-సుదర్శనం, సుదర్శన-నారసింహం, సుదర్శనాస్త్ర మంత్రం, యంత్రము, బీజాక్షరముల సంపుటి, సుదర్శన హోమం, ఆ హోమంలో వాడే మూలికలు, ద్రవ్యాలు వంటి అనేక సుదర్శన మంత్రరహస్యాలు వివరిస్తుందీ సుదర్శనసంహిత!

**14. విహగేంద్ర సంహిత :-** 'విహగేంద్రుడు'డనగా గరుత్మంతుడు (పక్షిరాజు). ఇందులో ధ్యానవవిధానం, వివిధ మూలమంత్రాల్ని జపించే పద్ధతి అగ్నిహోత్రకాండద, అందులో హవిస్సులు వేయవలసిన విధానం వర్ణిస్తుంది! ఈ 'విహగేంద్ర సంహితలోని 12వ అధ్యాయంలో వివిధరకాల ప్రాణాయామాలను విస్తారంగా వర్ణించి పూజలో వేరువేరు దశలలో చేయువలసిన వివిధ ప్రాణాయామల గురించి వర్ణించబడివున్నది!

**15. విష్ణుసంహిత :-** 30-అధ్యాయాలుగల ఈ "విష్ణుసంహిత" కర్మకాండ. జపహోమవిధానములేకాక విశ్వవ్యాపి అయిన పురుషుడూ,

అంతర్యామియగు జీవపురుషుడు, బహిర్యామియగు విశ్వపురుషుడూ; స్థూలసృష్టిలో భాగములూ, ప్రకృతి పురుషుల గురించి వర్ణిస్తుంది.

ఇందులోని విషయాలు భగవద్గీతలో చెప్పిన 1) క్షర పురుషుడు 2)అక్షర పురుషుడు 3) కూటస్థపురుషుడు, 4) పురుషోత్తముడు గురించిన వివరణను పోలివుంటుంది!

**16. విష్ణుతత్త్వ సంహిత :-** 39-అధ్యాయాలు కలిగిన ఈ పాంచరాత్ర గ్రంథంలో అభిషేకవిధానం, మంత్రదీక్ష-మంత్రస్నానం, అవభృధస్నానం, శరీరములో - నుదుటా ఛాతీమీద హృదయమునందు ధరించవలసిన వైష్ణవనామములు; ఆయా నాడీకేంద్రములలో ఆ నామం ధరించినందువల్ల కలిగే మహత్తు; శంఖచక్రముద్రలు కాల్చి వేసే సమాశ్రయణ విధానం గురించి వర్ణిస్తుంది!

విశేషంగా ఈ 16 పాంచరాత్రశాస్త్ర గ్రంథములలో వర్ణించే సృష్టి క్రయం ఈక్రిందివిధంగా కనిపిస్తుంది.

## సృష్టిక్రమం

పాంచరాత్రామంలోని సృష్టిక్రమం మూడురకాలుగా చెప్పబడింది.

1) బ్రహ్మసర్గం (సర్గమనగా సృష్టి) 2) ప్రకృతి సర్గం, 3) శుద్ధసర్గం!

**1. బ్రహ్మ సర్గం :-** ఇందులో బ్రహ్మసర్గం పరమాత్మయగు విష్ణు భగవానునినుంచి నాలుగు ముఖాఉలగల చతుర్ముఖ బ్రహ్మ సృష్టికాబడిన విధానం తెలుపుతుంది!

ఆ తర్వాత బ్రహ్మదేవుడు చేసిన సృష్టిక్రమం - అనగా జీవులను ఉత్పత్తిచేయుట మానవులను జనింపచేయుట!

**2. ప్రకృతి-సర్గం :-** ఇక తర్వాతదైన ప్రకృతి-సర్గంలో పంచభూతములు అనబడే భూమి జలం అగ్ని, వాయు, ఆకాశ తత్త్వములూ వీటికి మూలమైన 'ప్రధానము' వాటికి ఆధారభూతమైన సత్వ, రజస్సు, తమస్సులు అనబడే త్రిగుణములు చెప్పబడినవి!

ముందుగా ప్రధానము ఉద్భవిస్తుంది! రెండవ దశలో రజోగుణము ప్రకోసించి అహంకారం ఏర్పడుతుంది! మూడవదశలో సత్త్వగుణంలో బుద్ధి ఏర్పడుతుంది! ఆత్మలలో మూడు(3) రకములు చెప్పబడినాయి! 1. ప్రకాశాత్మ లేక తైజసము, 2. ప్రాకృతి ఆత్మ, 3. భూతాత్మ!

ఇందులో ప్రకాశాత్మవలన అయిదు జ్ఞానేంద్రియములు సృష్టించబడతాయి! వాటిద్వారా పనిచేసే మనస్సు ఉద్భవిస్తుంది! రెండవదైన 'తైజసాత్మ' నుంచి అయిదు కర్మేంద్రియాలు; అనగా కాళ్ళుచేతులు, మలవిసర్జన, కామక్రియల ఇంద్రియములూ ఏర్పడతాయి!

పంచభూతములను వాటి తన్మాత్రలను వాటి పంచీకరణములు వర్ణిస్తుంది పాంచరాత్రామగ గ్రంథంలోని సృష్టిక్రమం!

ఇకపోతే **(3) శద్ధసర్గము :-** పరిశుద్ధమైన సృష్టి! దీనిని చేసేవాడు పురుషోత్తముడగు పరవాసుదేవుడు; ఆయన తననుండి మూడు అంశలతో చెట్టునుండి మొలిచే కొమ్మలవలే ఉద్భవించే 1. అచ్యుత 2. సత్య 3. పురుష రూపాలలో వ్యాపిస్తాడు.

మూడవది అగు పురుషరూపంలో జీవులయొక్క అంతద్యామిగా భగవంతుడు తన సంకల్పంతో వారివారి పనులను వశంచేసి నడిపిస్తాడు! ఈయనయే దేవతలచేత పనులు చేయిస్తాడు! జీవులకు వారివారి సహజ గుణాన్నిబట్టి వాసనలు, సంకల్పాలు, స్వభావాలు సృష్టించి వారివారి స్వభావానికి తగిన సాధనామార్గాన్ని మోక్షవిదానాన్ని వారికి ఉపదేశిస్తాడు!

ఇకపోతే 'మాయ' ఈ పాంచరాత్ర ఆగమంలోని విశిష్టమైన తత్త్వం! జీవుడు తనలోని అంతర్యామిగా వున్న భగవంతుడి కరుణచేత ఈ మాయనుండి మేలుకొని కామక్రోధములనుంచి విముక్తుడై ఆత్మజ్ఞానం పొంది దానివలన ముక్తుడు ఎలా అవుతాడో తెలుపుతుంది!

మోక్షము - మోక్షమార్గము, మోక్షాన్ని పొందడానికి కావలసిన ఉపదేశాన్నిచ్చే గురువూ, గురువుకు శరణాగతిచేసే విధానం గురువు

శిష్యులకిచ్చే మంత్రదీక్ష; తద్వారా ఆత్మ, మనస్సు శరీరం పరిశుద్ధమై మనస్సు నిర్మలమై కామక్రోధాలు లేకుండా ఆకాశంవలే భగవంతునిపై ఏకాగ్రతలో నిలిచి ఆయన యందు పరమ ప్రేమ అనబడే భక్తిద్వారా భగవానునిలో లీనం కావడమే మోక్షం!

భగవంతుని ఉపాసించే ఈ మార్గంలో పాంచరాత్రంలో రెండు దశలు చెప్పబడినాయి! మొదటిది క్రియాఖ్యస్థితి అనగా క్రియ = పనులు శౌచం, మడి, ఆచారం, యజ్ఞాది క్రతువులు, తపస్సు, వాటి స్వభావం. అధ్యయనం, వేదములు పురాణాల పారాయణం, అహింస, కరుణ, దానం, ఇవి సాధకునిలో మొదటి మెట్టుగా క్రియాఖ్యలు అంటారు!

ఇకపోతే రెండవది సప్తాఖ్యలు! ఇక్కడ సప్త – అనగా జ్ఞానమని అర్థం! ఇది జ్ఞానయోగాన్ని మనలో కల ఆత్మని మనస్సు ధ్యానించే విధానం తెలుపుతుంది! బందీగావున్న జీవుడు తెలుసుకునే **(i) జ్ఞాత** అనబడే 'తాను', **(ii)జ్ఞేయం** అన్నది తెలుసుకోవలసిన వస్తువు వేరు గానూ అది తెలుసుకునే వస్తువును ప్రత్యక్షంగా అనుభవించే **(iii) జ్ఞానం –** ఈ మూడూ వేరువేరుగా దర్శిస్తాడు!

అంటే కన్ను అది చూసే ఎదుటి వస్తువూ, చూపును దృష్టికి గోచరింపచేసే వస్తువూ ఈ మూడు వేరుగాచూసే దశ – **'జ్ఞానాఖ్యం'** అనబడుతుంది!

ఈ మూడూ ఏకస్థితిలో వుండి త్రివిధములుగా కాకుండా – అంటే మూడూ వేరు వేరుగా కాకుండా చూసే తానూ; చూడబడే పరమాత్మ లేదా విశ్వం – చూసే మనదృష్టి – ఈ మూడూ ఏకస్థమై భగవంతునితో "తాను" అభేదస్థితిని పొంది నిర్వికల్పసమాధిస్థితి మోక్షాన్ని అందించే విధానమూ వర్ణిస్తోంది!

**3. భగవంతుడు :–**

ఆగమశాస్త్రం వర్ణించే మూడవ రహస్యం భగవంతుడు! ఆయననే (1) పరమాత్ముడు, (2) నారాయణుడు, (3) విష్ణుమూర్తి, (4) భగవంతుడు,

(5) వాసుదేవుడు అని వర్ణిస్తుంది పాంచరాత్రం!

వాసుదేవుడనగా సర్వజీవుల ఆత్మలలోనూ శరీరాలలోనూ – నివాసం వుండేవాడని అర్థం! **భగవంతుడనగా 'భగం'** అనగా తేజస్సు! వంతుడనగా సూర్యునికంటే కోట్లరెట్లు తేజస్సుతో వెలిగేవాడని అర్థం! ఇలాగ భగవంతుడనే మాటకు అర్థమూ – వ్యూహముల గురించీ పైన వర్ణించబడింది! వీటిలో **సంకర్షణుడు** – జ్ఞానస్వరూపడు. బలము ఆయన ప్రధాన లక్షణం! ప్రద్యుమ్నుడు ఐశ్వర్య గుణప్రధానుడు. వీర్యం ఆయన ప్రధానలక్షణం! అనిరుద్ధుడు శక్తిస్వరూపుడు! తేజస్సు ఆయన ప్రధాన లక్షణం!

ఇంకనూ పాంచరాత్రాగమం సంవత్సరచక్రంలోని పన్నెండు 12 మాసాలకూ అధిదేవతలైన

(1) **నారాయణుడు** – (చైత్రం)

(2) **మాధవుడు** – (వైశాఖం)

(3) **మధుసూదనుడు** – (జ్యేష్ఠ)

(4) **కేశవుడు** – (ఆషాఢం)

(5) **వైకుంఠుడు** – (శ్రావణం)

(6) **దామోదరుడు** – (భాద్రపదం)

(7) **ప్రద్యుమ్నుడు** – (ఆశ్వీజం)

(8) **అనిరుద్ధుడు (సంకర్షడు)** – (కార్తీకం)

(9) **నారసింహుడు** – (మార్గశిరం)

(10) **ఉపేంద్రుడు** – (పుష్యం)

(11) **దామోదరుడు** – (మాఘం)

(12) **గోవిందుడు** – (ఫాల్గుణం)

– అన్న ద్వాదశమూర్తులను వర్ణిస్తుంది!

వారి విగ్రహాలు ఎలా చేయాలో మూర్తిభేదాన్ని కూడా వర్ణిస్తుంది! దీనిని నా **"శ్రీవిష్ణుసహస్రనామ నవనీతవ్యాఖ్య"** లో 24 మూర్తుల విగ్రహాలను

వర్ణించినందున వాటిని మళ్ళీ ఇక్కడ తిరిగి పునరుక్తి చేయనవసరం లేదు!

ఇది – సంగ్రహంగా **పాంచరాత్రాగమం** స్వరూపం! ఇందులో చాలా గ్రంథాలు ప్రస్తుతం లభించడం కష్టం! కొన్ని ప్రాచీన తాళపత్రాలలో వున్నాయి! కొన్ని మాత్రమే అచ్చయ్యాయి! ఇందులో చాలాభాగం రామానుజులు తమ శ్రీభాష్యంలోనూ యామునాచార్యులవారి **"ఆగమ ప్రామాణ్యం"** లోనూ పేర్కొనబడినవి!

శ్రీకృష్ణపరమాత్మ వలన అవతరించిన స్వాత్త్వత ఋషి ప్రోక్తమైన **"సాత్త్వత సంహిత"** గురించి కూడా పేర్కొనబడింది! అది ఇప్పుడు లభించడం దుర్లభం.

## వేదాధ్యయనంలో

# అష్టవికృతులు

**వేద విద్వాన్ బ్రహ్మశ్రీ ఎన్.వి.రామకృష్ణ ఉడుపా, బెంగుళూరు**

అష్టోవికృతాయాః వికృతలక్షణాని : 8 వేదపఠనా విధానాలు వాటి లక్షణాలు చెప్పబడినవి.

**తైశిరీయే సమామ్నాయే మాళినైవ మహర్షి నాం**
**జటాధ్యా వికృతీ రష్టో లక్ష్యంతే నాతి విస్తరమ్**
**జటామాలా శిఖారేఖా ధ్వజో దండోరథోఘనః**
**అష్టావికృతయః ప్రోక్తా క్రమ పూర్వా మహర్షి భిః**

అర్థం: మహర్షి మాళినా ( మాఢినా) అష్ట వికృతులను అందించారు. ఇవి జటా, మాలా, శిఖా, రేఖా, ధ్వజా, దండా, రథా, ఘనా అనే ఎనిమిది విధములు.

వేదములను నేర్చుకొనేటప్పుడు వేద విద్యార్థులు ధారణ చేసి, చక్కగా గుర్తుపెట్టుకొనేందుకు వీలుగా ఉండే విధానములే ఈ అష్టవికృతులు.

**1. 'జటా':** మొదటి వికృతి రెండు విధములు. ఇందులో ఒకటి

**అనులోమ విలోమాభ్యాం త్రివారం హి ప్రఠేత్ క్రమం,**
**విలోమేపదవత్సంధిః అనులోమేయథాక్రమం.**

జటా రెండవ లక్షణం:

***క్రమే యథోక్తే పద జాతమేవ ద్విరధ్యసేత్ ఉత్తరమేవ పూర్వం***
***అధ్యస్య పూర్వంచ తథోత్తరేపదే అవసానమేవంహి జటాభీదీయతే***

ఇవి జటా లక్షణము, 1 2 2 1 ఇది జటాక్రమము.

**2. మాలా:** రెండవ వికృతి ఈ మాలా లో రెండు విధములున్నవి. క్రమ మాలా మరియు పుష్ప మాలా.

**క్రమ మాలా :**

*భూయాత్ క్రమ విపర్యాసా వర్ధస్యాదితోంతః (దితః.అంతతః)*
**అంతం చాదిం నంమే దేవిం క్రమమాలేతి గీయతే॥**

ఈ వేదోచ్చారణా విధానం విపరీతక్రమం అనగా reverse క్రమం దీనిని క్రమ మాలా అని తెలియవలెను.

క్రమమాలా ఉచ్చారణా క్రమం 1 2 6 6 2 3 6 5

6 అనేది ఆఖరి పదం, 5 అనేది ఆఖరి పదానికి ముందు ఉన్న పదం

అదేవిధంగా 3 4 5 4 ఉచ్ఛరించినప్పుడు ఆఖరిపదం కాకుండా 5 వది, ఆఖరిపదమై దాని తర్వాత ప్రస్తుతం ఆఖరి పదమైన 5నకు ఒకటి తక్కువైన నాలుగు, క్రమంలో చివరికి వస్తుంది. క్రమమాలా.

**పుష్పమాలా:**

**మాలా మాలేవ పుష్పాణాం పాదానాం గ్రంథినీ సాం**
**ఆవర్తనే త్రయ స్తస్యాం క్రమేవ వ్యుత్క్రమ సంక్రమాః**

జటా వికృతి వలనే పుష్పమాల ప్రతిపదం విరామం తీసుకుంటుంది. ఉదా: ఇతి కాల రాజ్ఞా ఇతి రాజ్ఞా వలె కాల పదం విశ్రాంతి తీసుకుంటుంది. సంక్రమ: పుష్పమాలా దీనిలో ప్రతిసారీ ఒక పదమునకు విశ్రాంతి ఉంటుంది.

**3. శిఖా:** ఇది మూడవ వికృతి.

***పాదోత్తరాం జటామేవ శిఖా మార్యాః ప్రచక్షతే***

జటా చివర మాత్రం, జట ఆవృత్తిలో వలె ప్రతిపదం బయటకు తీసుకోబడుతుంది. చివర ఒక పదం చేర్చబడుతుంది.

**4. రేఖా:** ఇది నాల్గవ వికృతి

**క్రమాత్ ద్విత్రిచతుష్టంచ, పదక్రమ ముదాహరేత్**
**పృదక్ పృదక్ విపరీస్య రేఖామత పునః క్రమాత్**

2 3 4 5 వరస క్రమంలో చేర్చబడతాయి. ఆ తర్వాత ఒకదాని తర్వాత ఒకటి విడిచి పెట్టబడతాయి. ఇది రేఖా వికృతి.

**5. ధ్వజా:** ఇది ఐదవ వికృతి

***బ్రూయాత్ ఆధేత్ క్రమం సమ్యక్ అంతా దుత్తారయేద్యతి***

